

ఆర్టీసీకి మాఘ పౌర్ణమి ఆదాయం రూ.8.33 లక్షలు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మాఘ పౌర్ణమి సందర్భంగా అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి పూడిమడకకు ప్రత్యేక బస్సులు నడపడం ద్వారా రూ. 8.33 లక్షల ఆదాయం లభించిందని ఇన్‌చార్జి డీఎం రవిచంద్ర తెలిపారు. గత ఏడాది 35 బస్సులు నడపగా రూ.8.16 లక్షల ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది కూడా 35 బస్సులనే నడిపినప్పటికీ ఆదాయం రూ.17 వేలు పెరిగిందన్నారు. గత ఏడాది ఓఆర్ 134 శాతంకాగా, ఈ ఏడాది 145కి పెరిగిందన్నారు.

సహకారానికి అవినీతి చీడ!

అక్రమాలకు అడ్డాగా మారిన జిల్లా కార్యాలయం

- డబ్బులు ముట్టచెబితేనే పనులు
- ఫర్నీచర్ కొనుగోలు పేరుతో పీఏసీఎస్‌ల నుంచి అక్రమ వసూళ్లు
- ఆడిట్ అధికారుల నుంచి పర్సన్ ఇన్‌చార్జిల వరకు అంతా కుమ్మక్కు
- రుణాల మంజూరు, రీషెడ్యూల్‌కు రైతుల నుంచి డబ్బులు వసూలు



కశింకోట ఆర్‌ఈసీఎస్‌లో ఏర్పాటు చేసిన జిల్లా సహకార కార్యాలయం

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లా సహకార అధికారి కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. ఆడిట్ అధికారుల నుంచి పర్సన్ ఇన్‌చార్జిల వరకు ఎవరిస్థాయిలో వారు అందినకాడికి దండుకొంటున్నారు. జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏ పని జరగాలన్నా డబ్బులు ముట్టజెప్పాల్సిన పరిస్థితి నెలకొందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పీఏసీఎస్‌ల నుంచి జిల్లా సహకార కార్యాలయంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లా సహకార కార్యాలయం ఆడిట్ విభాగం అధికారి గోవిందరావు, పీఏసీఎస్‌ల నుంచి ఫర్నీచర్ కొనుగోళ్ల పేరుతో వసూళ్లకు పాల్పడడం ఇందుకు ఒక ఉదాహరణ. సదరు అధికారి అవినీతి బాగోతంపై ఇటీవల కొందరు ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన అధికారులు.. వసూళ్లు జరిగినట్టు రుజువు కావడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాల పునర్విభజన తరువాత అనకాపల్లి జిల్లా సహకార అధికారి కార్యాలయాన్ని కశింకోటలో వున్న ఆర్‌ఈసీఎస్ ప్రధాన కార్యాలయంలోని ఒక గదిలో ఏర్పాటు చేశారు. కార్యాలయంలో ఫర్నీచర్, కంప్యూటర్లు, బీరువాలు, ఇతర సామగ్రి కొనుగోలుకు అప్పటి వైసీపీ ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. కార్యాలయాలను మాత్రం వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా ఏర్పాటైన జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఫర్నీచర్ కొనుగోలు చేయాలంటూ ఆడిట్ అధికారి గోవిందరావు.. పీఏసీఎస్‌ల నుంచి అక్రమ వసూళ్లకు తెరతీశారు. సంఘం లావాదేవీల ఆధారంగా ప్రతి పీఏసీఎస్ నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఫర్నీచర్ కొనుగోలు పేరుతో దండుకున్నారు. పీఏసీఎస్‌లలో అవినీతి, అక్రమాలను గుర్తించాల్సిన ఆడిట్ విభాగం అధికారుల ద్వారానే ఈ వసూళ్ల వ్యవహారం నడిపారు. అప్పట్లో ఫర్నీచర్ కొనుగోలుకు డబ్బులు ఇచ్చిన వారిలో కొంతమంది సిబ్బందికి, ఇటీవల జిల్లా సహకార అధికారి కార్యాలయం అధికారుల మధ్య పొరపొచ్చాలు ఏర్పడడంతో ఫర్నీచర్ కొనుగోలు పేరుతో జరిగిన అక్రమ వసూళ్ల గురించి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అధికారులకు విస్తుగొలిపే అక్రమాలు బయటపడినట్టు తెలిసింది.

జిల్లాలో నర్సీపట్నం మండలం చెట్టుపల్లి, రోలుగుంట మండలం జానకిరామపురం పీఏసీఎస్‌లలో పెద్దఎత్తున నిధులు దుర్వినియోగం అయినట్టు ఇటీవల అధికారులు తేల్చారు. మరికొన్ని పీఏసీఎస్‌లలో పర్సన్ ఇన్‌చార్జిల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ముఖ్య అధికారుల నుంచి ఆడిట్ విభాగం అధికారుల వరకు అంతా ఏకమై పథకం ప్రకారం పీఏసీఎస్‌ల నుంచి డబ్బులు దండుకుంటున్నట్టు తెలిసింది. ప్రస్తుతం జిల్లాలోని పీఏసీఎస్‌లకు పాలకవర్గాలు లేకపోవడంతో నాలుగైదు సంఘాలకు కలిపి ఒక అధికారి పర్సన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇదే అదునగా భావించిన కొందరు అధికారులు, తాము పర్సన్ ఇన్‌చార్జిలుగా వున్న పీఏసీఎస్‌లలో అన్ని రకాల లావాదేవీలలో వసూళ్లకు అలవాటు పడ్డారు. రైతులకు రుణాల మంజూరు, రుణాల రీషెడ్యూల్ చేయాలంటే ప్రత్యేకంగా ఒక రేటు నిర్ణయించి దండుకుంటున్నట్టు సమాచారం. పీఏసీఎస్‌లలో సిబ్బంది నెలనెలా పెట్టే స్టేషనరీ బిల్లులు, తాత్కాలిక ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు, ఇతరత్రా బిల్లులు క్లియర్ చేయాలంటే ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తున్నది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పీఏసీఎస్‌ల పర్సన్ ఇన్‌చార్జిలు, జిల్లా సహకార కార్యాలయం ఆడిట్ విభాగంలో కొందరు అధికారుల అక్రమ వసూళ్లపై మరింత లోతుగా విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు, అడ్డగోలు వ్యవహారాలు వెలుగులోకి వచ్చే అవకాశం వుందని అంటున్నారు.

నేడు మంత్రి లోకేశ్ విశాఖ రాక



విశాఖపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాత్రి నగరానికి రానున్నారు. ఆయన గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి సాయంత్రం 5.45 గంటలకు బయలు దేరి 6.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి రాత్రి 7.10 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుని బస చేస్తారు. శనివారం ఉదయం 9.30 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో గల సన్‌రే విలేజ్ రిసార్ట్‌లో వెళతారు. అక్కడ జస్టిస్ డి.రమేష్ కుమార్తె వివాహానికి హాజరవుతారు. అనంతరం 11.30 గంటలకు బయలుదేరి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని మధ్యాహ్నం 12.55 గంటలకు హైదరాబాద్ వెళతారు.

ఆర్‌ఈసీఎస్ ఎండీగా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ



ఆర్‌ఈసీఎస్ నూతన ఎండీ ప్రసాదరావు

కశింకోట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (ఆర్‌ఈసీఎస్) ఎండీగా ప్రసాదరావు గురువారం సంస్థ ప్రధన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈపీడీసీఎల్ అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న ఆయన ఆర్‌ఈసీఎస్ ఎండీగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ సందర్భంగా ఆయనను ఈఈ రామకృష్ణ, ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో పది మంది..

నామినేషన్ల ఉపసంహరణకు ముగిసిన గడువు

- 27వ తేదీన పోలింగ్
- 22,493 మంది ఓటర్లు
- 123 కేంద్రాలు
- ఏయూలో మార్చి 3న ఓట్ల లెక్కింపు
- రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్



మీడియాతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్. చిత్రంలో డీసీపీ అజితా వేజెండ్ల, డీఆర్వో భవానీశంకర్ ఉన్నారు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పది మంది పోటీలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఈసీ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ఠ చర్యలు తీసుకున్నామన్నారు. దీనిలో భాగంగానే విశాఖ జిల్లాలో 12 ఎంసీసీ బృందాలు, ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ నియమించామన్నారు.

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఈనెల 27వ తేదీ ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఆరు జిల్లాల పరిధిలో 22,493 మంది ఓటర్లు (పురుషులు 13,508 మంది, మహిళలు 8,985) మంది ఉన్నారన్నారు. మొత్తం 123 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూర్చున్నామని, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాటుచేస్తున్నామన్నారు. పోలింగ్‌లో పాల్గొనే సిబ్బందికి రెండు విడతలుగా శిక్షణ ఇస్తున్నామని, ఓటర్లకు వివరాలతో స్లిప్పులు అందజేస్తామన్నారు. పోలింగ్ తరువాత బ్యాలెట్ బాక్సులు ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరుస్తామని, మార్చి 3వ తేదీన అక్కడే ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల తరువాత ప్రచారం నిర్వహించకూడదని కలెక్టర్ అన్నారు. విలేకరుల సమావేశంలో డీసీపీ అజితా వేజెండ్ల, డీఆర్వో భవానీశంకర్ పాల్గొన్నారు.

బరిలో అభ్యర్థులు వీరే...

1. కోసూరు రాధాకృష్ణ, 2.నూకల సూర్యప్రకాష్, 3.పాకలపాటి రఘువర్మ, 4.కోరెడ్ల విజయగౌరి, 5.రాయల సత్యనారాయణ, 6.గాదె శ్రీనివాసులనాయుడు, 7.నత్తలూరి పద్మావతి, 8.పెదపెంకి శివప్రసాద్, 9.సుంకర శ్రీనివాసరావు, 10. పోతల దుర్గాప్రసాద్

రేషన్ బియ్యంలో రాళ్లు, ఎలుకల వ్యర్థాలు

రేషన్ డీలర్లు, ఎండీయూ సిబ్బందిని నిలదీస్తున్న కార్డుదారులు

- గోదాము నుంచి తెచ్చిన బియ్యాన్నే సరఫరా చేస్తున్నట్టు సమాధానం
- పట్టించుకోని పౌరసరఫరాల అధికారులు



జంపపాలెంలో విచారణ చేస్తున్న పౌర సరఫరాల డీటీ కె.నూకరాజు, ఆర్ఐ విష్ణు



జంపపాలెంలో పంపిణీ చేసిన రేషన్ బియ్యంలో నల్లగా కనిపిస్తున్న ఎలుకల వ్యర్థాలు

ఎలమంచిలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పౌర సరఫరాల శాఖ అధికారులు ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో రాళ్లు, ఎలుకల పెంటికలు వస్తున్నాయని మండలంలోని జంపపాలెం గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే విధమైన బియ్యం అందజేస్తున్నారని, రేషన్ డీలర్లకు చెప్పినా పట్టించుకోవడంలేదని అన్నారు. రాళ్లు, ఎలుకల పెంటికలతో ఉన్న బియ్యాన్ని ఎలా వండుకుని తింటామని ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. గోదాముల్లో బియ్యం వ్యర్థాలను ఊడ్చి, బస్తాల్లో నింపి తమకు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని విమర్శిస్తున్నారు. ఎండీయూ వాహనాల సిబ్బందిని అడిగితే.. ఎంఎల్ఎస్ గోదాములో ఇచ్చిన బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సమాధానం ... మిగతా 8వ పేజీలో

ఈ రోడ్డుకు మోక్షం లేదా?

అధ్వానంగా శృంగవరం-గన్నవరంమెట్ట రహదారి

- అడుగడుగునా గోతులతో నరకప్రయాణం
- రోడ్డు అభివృద్ధికి వైసీపీ హయాంలో రూ.14 కోట్లు మంజూరు
- 2022లో అప్పటి ఎమ్మెల్యే గణేశ్ శంకుస్థాపన
- టెండర్ ప్రక్రియ సైతం పూర్తి
- బిల్లులు రావేమోనన్న భయంతో పనులు మొదలుపెట్టని కాంట్రాక్టర్
- కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కదలిక
- పాత రేట్లకే పనులు చేయడానికి కాంట్రాక్టర్ అంగీకారం
- గత ఏడాది డిసెంబరు 3న స్పీకర్ అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన
- 70 రోజులైనా మొదలుకాని పనులు



తుని-నర్సీపట్నం మార్గంలో ఎ.శరభవరం వద్ద అధ్వానంగా ఉన్న రహదారి

నాతవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): **నాతవరం మండలం తుని-నర్సీపట్నం మార్గంలో శృంగవరం నుంచి గన్నవరంమెట్ట వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగి రెండు నెలలు దాటినప్పటికీ పనులు మాత్రం మొదలుకాలేదు. టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తికాగా, తక్కువ రేటుకు కోట్ చేసిన కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టలేదు. వెంటనే పనులు మొదలుపెట్టి, వర్షాకాలం వచ్చేలోగా పూర్తిచేస్తేనే రోడ్డు నిర్మాణం నాణ్యతగా వుంటుందని స్థానికులు అంటున్నారు.**

నర్సీపట్నం- తుని ఆర్‌అండ్‌బీ రోడ్డులో నాతవరం మండలం శృంగవరం నుంచి గన్నవరంమెట్ట వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రహదారి మొత్తం ఛిద్రమై, అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి తారు రోడ్డు ఆనవాళ్లు లేకుండా పోయింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని అభివృద్ధి చేయడానికి గత ప్రభుత్వ హయాంలో అధికారులు ప్రతిపాదనలు పంపగా, మూడేళ్ల క్రితం రూ.14 కోట్లు మంజూరయ్యాయి. 2022లో అప్పటి ఎమ్మెల్యే గణేశ్ శంకుస్థాపన కూడా చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన తరువాత ఆర్‌అండ్‌బీ అధికారులు కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ చేసుకున్నారు. 2023 డిసెంబరునాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తికావాలి. అయితే అప్పట్లో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు సక్రమంగా మంజరయ్యేవికాదు. దీంతో కాంట్రాక్టర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చాలామంది పనులను మధ్యలో వదిలేశారు. శృంగవరం-గన్నవరంమెట్ట రోడ్డు నిర్మాణం చేపడితే తన పరిస్థితి కూడా ఇలాగే వుంటుందన్న అనుమానంతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు. ఆర్‌అండ్‌బీ అధికారులు కనీసం గోతులు కప్పడం వంటి నిర్వహణ పనులు కూడా చేపట్టకపోవడంతో రహదారి మరింత దారుణంగా తయారైంది. ఎంబీపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సొంత సొమ్ము వెచ్చించి క్రషర్ బుగ్గిని తీసుకువచ్చి ఎ.శరభవరం వద్ద గోతులను తాత్కాలికంగా కప్పారు. గత ఏడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల నాయకులు శృంగవరం-గన్నవరంమెట్ట రోడ్డు నిర్మాణం విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఆర్‌అండ్‌బీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకున్నారు. గతంలో టెండర్ పొందిన కాంట్రాక్టర్‌తోనే పనులు చేయించాలని సూచించారు. ఇందుకు కాంట్రాక్టర్ సైతం ... మిగతా 8వ పేజీలో



ఏఎల్‌పురం మార్కెట్‌లో కొనుగోలుదారుల కోసం టమాటా క్రేట్లతో ఎదురు చూస్తున్న రైతులు

టమాటా కిలో రూ.2

దారుణంగా పడిపోయిన ధర

- ఏఎల్‌పురం మార్కెట్‌లో 30 కిలోల క్రేట్ రూ.50-60
- అయినాసరే కొరవడిన కొనుగోలుదారులు
- వంద క్రేట్లకుపైగా సరకును తిరిగి తీసుకెళ్లిపోయిన రైతులు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): టమాటా ధర మరింత పడిపోయింది. వారం క్రితం 30 కిలోల క్రేట్ రూ.150 పలకగా, గురువారం రూ.50-60 తగ్గిపోయింది. రైతులకు కిలోకు రూ.2 మాత్రమే దక్కింది. అయినాసరే కొనుగోలుదారులు లేకపోవడంతో సుమారు వంద క్రేట్ల టమాటాలను తిరిగి ఇళ్లకు తీసుకెళ్లిపోయారు.

గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామానికి సమీపంలో వున్న గొలుగొండ, కొయ్యూరు మండలాలోని పలు గ్రామాల రైతులు కూరగాయ పంటలను సాగు చేస్తుంటారు. వీటిని ఏఎల్‌పురం మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. కొద్ది రోజుల నుంచి టమాటాల దిగుబడి వస్తుండడంతో ధరలు క్రమేపీ తగ్గిపోతున్నాయి. సుమారు ... మిగతా 8వ పేజీలో

కోటవురట్ల సీహెచ్‌సీలో కేంద్ర బృందం తనిఖీలు

- రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా



రికార్డులు పరిశీలిస్తున్న కేంద్ర బృందం ప్రతినిధి డాక్టర్ వరుణ్

కోటవురట్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం కేంద్ర బృందం ఆకస్మికంగా తనిఖీచేసింది. కేంద్ర బృందం ప్రతినిధి డాక్టర్ వరుణ్ ఆధ్వర్యంలో సుమారు రెండు గంటలపాటు తనిఖీలు చేపట్టారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మందుల స్టాక్ రూమ్‌ను పరిశీలించి జాబితా ఆధారంగా ఉన్నాయా?, లేదా? అని పరిశీలించారు. ప్రతి రోజూ ఆస్పత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని సిబ్బందిని అడగగా, 200 మందికి పైగా వస్తున్నారని వారు బదులిచ్చారు. ఆస్పత్రికి వస్తున్న షుగర్, టీబీ రోగులకు ఇచ్చే మందులు వేర్వేరు రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారా?, లేదా? అని ప్రశ్నించారు. గర్భిణుల వార్డులో సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం తంగేడు హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. సెంటర్ ముందు ఉన్న చెత్తాచెదారాన్ని ఆయన ఫొటో తీశారు. సెంటర్‌లో మందుల కొరత ఉందా? అని ఆరా తీశారు. రికార్డుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు గుర్తించారు. ఆయన వెంట జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జగదీశ్ నానాజీ, ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

చెట్లకు పరిహారం ఇప్పించండి

» హోం మంత్రికి నేతల వినతి

నక్కపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజయ్యపేట, చందనాడ, అమలాపురం, డీఎల్ పురం గ్రామాల్లో ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో వున్న చెట్లకు కూడా పరిహారం ఇప్పించాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు పలువురు నేతలు కోరారు. గురువారం హోం మంత్రి అనితను ఆమె నివాసం వద్ద జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వెలగా సుధాకర్, డీఎల్‌పురం ఎంపీటీసీ మాజీ సభ్యుడు గింజాల వెంకటరమణ, వి.హరికృష్ణ తదితరులు కలిశారు. చెట్లకు కూడా పరిహారం ఇప్పించాలని రైతుల కోరుతున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అనిత హామీ ఇచ్చారు.

దక్షిణ కాశీ విశ్వేశ్వరస్వామి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

అచ్యుతాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మునగపాక మండలం వాడ్రాపల్లిలోని అన్నపూర్ణాదేవి సహిత దక్షిణ కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం తమ కార్యాలయంలో ప్రారంభించారు. ఈనెల 26వ తేదీన కల్యాణాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

నేడు ఆరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్యుతాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల కింద పెరిగిన చెట్ల కొమ్మల నరికే కార్యక్రమం చేపడుతున్నందున శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. మండలంలోని పెదపాడు, తిమ్మరాజుపేట, ఖాజీపాలెం, అందలాపల్లి, హరిపాలెం, జగ్గన్నపేటల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

మునగపాక జడ్పీ హైస్కూల్‌లో సైకిల్ షెడ్ నిర్మాణానికి పరిశీలన

మునగపాక, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ హైస్కూల్‌లో సైకిల్ షెడ్ నిర్మాణానికి పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. గతంలో ఉన్న సైకిల్ షెడ్‌ను ఆవరణలో ఆధునికీకరణ పనులు, కొత్త భవనాల నిర్మాణంతో తొలగించారు. తిరిగి ఆ షెడ్‌ను నిర్మించడానికి అదే పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆడారి గంగ మహేష్, పొలిమేర దేవతనాయుడు, సన్యాసిరావు తదితరులు గురువారం స్థల పరిశీలన చేశారు. వారికి పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు ధన్యవాదాలు చెప్పారు.

పూరిల్లు దగ్ధం

నక్కపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేబాక శివారు తిరుపతిపాలెం గిరిజన గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన తామాడ చించయ్యమ్మ గురువారం ఉదయం వంట చేస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో ఆమెను సురక్షితంగా స్థానికులు బయటకు తీసుకువచ్చారు. ఇంట్లో వున్న సామగ్రి కాలి బూడిదవ్వడంతో సుమారు 2 లక్షలు ఆస్తినష్టం జరిగినట్టు గ్రామస్థులు చెప్పారు. ఆర్ఐ కన్నబాబు, వీఆర్వో దేవుడు వివరాలు సేకరించారు. విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు వెల్లంకి కాసులు, కూటమి నాయకులు కరణం సూరిబాబు, రాజేశ్, సాదిరెడ్డి వర ప్రసాద్, గంట్యాడ రమేశ్, గడ్డిమళ్ల శ్రీను, సాదిరెడ్డి శ్రీను బాధితురాలిని పరామర్శించారు.

'అర్జీలను వేగంగా పరిష్కరించాలి'



వీఆర్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న డీటీ నీరజ

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ నీరజ వీఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో మండల సర్వేయర్ నారాయణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ మణికంఠ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు గైడ్స్ పంపిణీ

కోటవురట్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాములవాక కిల్లాడ రామూర్తినాయుడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు గైడ్స్‌ను బోడపాలెం సర్పంచ్ ఎరుకునాయుడు, పాములవాక మాజీ సర్పంచ్ కిల్లాడ శ్రీనివాసరావు రామన్నపాలెం సర్పంచ్ పోలుపర్తి చినబాబు, కొత్తూరు మాకిరెడ్డి నాయుడు గురువారం అందజేశారు. టెన్త్ క్లాసు విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన వారికి గుర్తింపు

» పేటలో త్వరలో అన్న క్యాంటీన్లు

» సమన్వయకర్తల సమావేశంలో హోం మంత్రి అనిత



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర హోం మంత్రి అనిత

నక్కపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పార్టీ విజయం కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తప్పనిసరిగా కూటమి పాలనలో గుర్తింపు వుంటుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. గురువారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో పార్టీ సమన్వయకర్తలు, ముఖ్య నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసం జరిగిందన్నారు. కూటమి పాలన ఏర్పడిన ఏడు నెలల్లోనూ పాయకరావుపేట నియోజకవర్గంలో రూ.40కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. చేపడుతున్న అభివృద్ధి పనులు గురించి ప్రజలకు కూడా తెలియజేయాల్సిన అవసరం పార్టీ శ్రేణులపై వుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలుచేస్తోందని చెప్పారు. త్వరలో పాయకరావుపేట నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకోసం స్థల పరిశీలన చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి వెంకటేశ్, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, లాలం కాశీనాయుడు, చిట్టిబాబు, జనార్దన్, గింజాల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, తుంపాల నాగేశ్వరరావు, వైబోయిన రమణ, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

'మీ గణితం' పుస్తకాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి



'మీ గణితం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట: విద్యార్థులతోపాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా 'మీ గణితం' పుస్తకం రచించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ షేక్ నాగూర్ కృషి అభినందనీయమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం నక్కపల్లి క్యాంపు కార్యాలయంలో గుంటపల్లి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు డాక్టర్ షేక్ నాగూర్ రచించిన 'మీ గణితం' పుస్తకాన్ని మంత్రి అనిత ఆవిష్కరించారు. అనంతరం ఆయనను మంత్రి ఘనంగా సత్కరించారు. టీడీపీ నాయకుడు గూటూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ షేక్ నాగూర్ రచించిన 'మీ గణితం' పుస్తకం 1,000 కాపీలు ముద్రిస్తానని ప్రకటించారు.

టీడీపీలో పలువురు చేరిక

పాయకరావుపేట రూరల్: మండలంలోని మంగవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం టీడీపీలో చేరారు. నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో హోం మంత్రి స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీడీపీలో చేరిన నీటి సంఘం అధ్యక్షుడు గూటూరు రామగోవిందు, డైరెక్టర్లు శివ, వెంకట్రావు తదితరులకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, యాళ్ల వరహాలబాబు, గొర్రెల రాజబాబు, బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, దేవవరపు ఆనంద్ పాల్గొన్నారు.

25లోగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి

» జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు



తెరువుపల్లిలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న మోహనరావు

ఎలమంచిలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీని రైతులు ఈ నెల 25వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు తెలిపారు. గురువారం మునిసిపాలిటీలోని తెరువుపల్లిలో రిజిస్ట్రీ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం సర్వర్ వేగవంతంగా ఉన్నందున రైతులంతా తొందరగా నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం 11 అంకెల గుర్తింపు కార్డును ప్రభుత్వం జారీ చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ ఫలాలు అందుకోవడానికి సులభతరంగా ఉంటుందన్నారు. ఎలమంచిలి వ్యవసాయాధికారి పి.మోహనరావు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 722 మంది రైతులు నమోదు చేయించుకోగా.. మిగిలిన 6,856 మంది 1బి, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకి లింక్ అయిన ఫోన్ నంబరుతో నమోదు చేయించుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బ్లెస్సీ, ప్రసన్న పాల్గొన్నారు.

మునగపాకలో..

ప్రభుత్వం ఆదేశించిన ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహన్‌రావు పిలుపు నిచ్చారు. స్థానిక సచివాలయంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీని గురువారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 600 మంది రైతులు నమోదు చేసుకున్నారని మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్నకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో దేవి, వీఏఏ సింధు, రైతులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు అన్నారు. గురువారం దిమిలిలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అపరాలు, చిరుధాన్యాలు, సాగు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ కూరగాయల సాగుపై దృష్టిసారించాలన్నారు. భూమి కలిగి ఉన్న ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏలు పి.శ్రీధర్, సీహెచ్ సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారిణి సి.సుమంత, ఏఓ పి.విజేత (డి.ఆర్.సి) ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామారావు, సంతోషి, మేఘన,శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూడిమడక జాతర



జగన్నాథస్వామి ఆలయం వద్ద సందడి

అచ్యుతాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పూడిమడకలో మాఘ పౌర్ణమి జాతర కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం మాఘపౌర్ణమికి ఇక్కడ భారీగా జాతర జరుగుతుంది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి సముద్రస్నానాలు చేస్తారు. అదే విధంగా ఈ ఏడాది కూడా మంగళ, బుధవారాలు ఇక్కడ జాతర కొనసాగింది. ఆ తరువాత మూడు రోజుల పాటు కూడా ఇక్కడ జాతర జరుగుతుంది. ఈ క్రమంలో గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన దుకాణాల్లో అమ్మకాలు జోరుగా సాగాయి. దుకాణాలన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. మాఘపౌర్ణమి తరువాత మూడు రోజులు ఇక్కడ సుమారు రూ.50 లక్షల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

టెన్త్ విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు : డిప్యూటీ డీఈవో



సోమలింగపాలెంలో టెన్త్ విద్యార్థుల ఇళ్లకు వెళ్లిన డిప్యూటీ డీఈవో అప్పారావు

ఎలమంచిలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకుని పరీక్షలకు హాజరు కావాలని డిప్యూటీ డీఈవో అప్పారావు అన్నారు. గురువారం మునిసిపాలిటీ సోమలింగపాలెంలో జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం బీవీఎస్. సాయిబాబాతో కలిసి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. పది విద్యార్థులంతా ప్రణాళికబద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు సహకరించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమయం వృథా కాకుండా చదువుపై ఏకాగ్రత పెట్టాలన్నారు. కార్యక్రమంలో జంపపాలెం స్కూలు హెచ్‌ఎం శాస్త్రి, పాఠశాల కమిటీ చైర్మన్ పీఎస్. విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎలమంచిలి ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని మంగవరం జడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థుల అభ్యాస ఫలితాలు, తదితర అంశాలపై ఉపాధ్యాయుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం మాట్లాడుతూ టెన్త్ పరీక్షలపై దృష్టిపెట్టి శ్రద్ధగా చదువుకోవాలన్నారు. తర్వాత మధ్యాహ్న భోజనం పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 జి.రమేష్‌బాబు, హెచ్‌ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 37 మందికి జరిమానా

ఎలమంచిలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 రోజుల నుంచి డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 44 మందిని గురువారం కోర్టుకు తరలించగా, 37 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ఎలమంచిలి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జరిమానా విధించారని ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. అలాగే ఏడుగురికి మూడు రోజుల పాటు రిమాండ్ విధించారన్నారు.

బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన



ఆడపిల్లలకు బహుమతులు అందజేస్తున్న గ్రామ నాయకుడు నాని

రాంబిల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడనర్సాపురం ఎంపీయూపీ స్కూల్లో గురువారం మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఒన్‌స్టాప్ సెంటర్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌స్టాప్ సెంటర్ కార్యనిర్వహణాధికారి కేఎంవీ మంజులావాణి కార్యక్రమం అవశ్యకత, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందించే సేవలను వివరించారు. ఈ సందర్భంగా మంజులావాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. అనంతరం ఆడపిల్లల సంరక్షణపై ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలకు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.రామారావు, జనసేన గ్రామ నాయకుడు కారే నాని, మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య, స్కూల్ చైర్మన్ తేజ, ఆర్‌వైడీఎస్ కార్యదర్శి సూరాడ నూకరాజు, వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధులు ఝాన్సీరాణి, సరస్వతి, రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం



ఎస్. రాయవరంలో షిర్డీ సాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి స్థానికులతోపాటు పరిసర గ్రామాల భక్తులు ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎస్.కృష్ణమూర్తి, ఎస్.సూర్యనారాయణ, బత్తుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరిన రాంబిల్లి బస్‌స్టేషన్



రాంబిల్లిలో శిథిలావస్థకు చేరుకున్న బస్‌స్టేషన్

రాంబిల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సమీపంలో నిర్మించిన బస్‌స్టేషన్ ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరుకుంది. దీని నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో శిథిలావస్థకు చేరువైంది. బస్‌స్టేషన్ శ్లాబ్, గోడలు, పెచ్చులు ఊడిపోయి ఇనుప ఊసలు బయటకు కనిపిస్తున్నాయి బస్‌స్టేషన్‌లో ఉన్న రెండు షాపులతోపాటు గచ్చు కూడా పూర్తిగా దెబ్బతింది. సంబంధిత అధికారులు శిథిలావస్థకు ఉన్న బస్‌స్టేషన్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

కారిడార్ రోడ్డు కోసం రైతులతో ఆర్డీవో సమావేశం



రైతులతో సమావేశమైన ఆర్డీవో వీవీ రమణ

నక్కపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ రోడ్డు కోసం గురువారం కాగిత రెవెన్యూ పరిధిలోని రైతులతో ఆర్డీవో వీవీ రమణ సమావేశమయ్యారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రైతుల సమస్యలను ఆర్డీవో తెలుసుకున్నారు. డి.పట్టాదారులకు కూడా పూర్తి న్యాయం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ కోరారు. కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఆర్డీవో చెప్పారు.సమావేశంలో గంటా నర్సింగరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

సందడిగా వెంకటాపురం మరిడిమాంబ జాతర

» అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు



మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఎలమంచిలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీలోని వెంకటాపురంలో గురువారం మరిడిమాంబ అమ్మవారి జాతర భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానికులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతరను పురస్కరించుకుని గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

మామిడి సీజన్‌కి ప్యాక్ హౌస్ షెడ్ సిద్ధం

» జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ప్రభాకరరావు



సీతారాంపురంలో ప్యాక్ హౌస్ షెడ్ పనులను పరిశీలిస్తున్న డీహెచ్‌ఓ జి.ప్రభాకరరావు

పాయకరావుపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలో సీతారాంపురంలో ఎఫ్‌పీఓకి మంజూరైన ప్యాక్ హౌస్ షెడ్ ఈ ఏడాది మామిడి సీజన్‌కి అందుబాటులోకి రానుందని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జి.ప్రభాకరరావు తెలిపారు. గురువారం ఇక్కడకు వచ్చిన ఆయన స్థానిక తాండవ వేలీ ఉద్యానవన, వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులకు మార్కెటింగ్ చేసేందుకు సబ్సిడీపై ప్యాక్ హౌస్ షెడ్ మంజూరైందన్నారు. రూ.4.2 లక్షలతో ఏర్పాటుచేయనున్న ఈ షెడ్డులో మామిడి పంటను ఆరబెట్టుకోవడం, శుభ్రం చేసుకోవడంతోపాటు గ్రేడింగ్, బాక్స్ ప్యాకింగ్ చేసుకునే సౌకర్యాలు ఉంటాయన్నారు. అంతకుముందు డీహెచ్‌ఓ మండలంలోని సీతారాంపురంలో మామిడి, జీడి మామిడి తోటలతోపాటు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్యాక్ హౌస్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ జీవీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై అసభ్యకర పోస్టులు

» చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళల డిమాండ్



అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేస్తున్న తెలుగు మహిళలు

మునగపాక, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మునగపాక ఎస్.ఐ పి.ప్రసాదరావుకు ఫిర్యాదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ విధంగా పథకాలపై పార్వర్డు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేసిందన్న విషయాన్ని ఎస్ఐ దృష్టికి తెలుగు మహిళలు ఆడారి మంజు, కడియం అనూరాధ, మాలతి తీసుకువచ్చారు.

డ్రాయింగ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

ఎలమంచిలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పులపర్తి, పురుషోత్తపురం జడ్పీ హైస్కూల్లో గత నెల నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీల విజేతలకు గురువారం బహుమతులను అందజేశారు. గత నెలలో 36వ జాతీయ రహదారి భద్రతా వేడుకల్లో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ములకలాపల్లి మైహోమ్ సిమెంటు పరిశ్రమజీఎం బి.రామస్వామి అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ డీజీఎం (పీఅండ్‌పీ)ఎల్.శ్రీనివాసరావు, డిప్యూటీ మేనేజరు కె.సతీష్ రెడ్డి, సేఫ్టీ అధికారి డి.షణ్ముఖరావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించకుంటే
17 నుంచి చెత్త సేకరణ నిలిపివేత

» జీవీఎంసీ క్లాప్ వాహనాల లోడర్లు హెచ్చరిక



వాహనాల యార్డు వద్ద నిరసన తెలియజేస్తున్న కార్మికులు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మూడు నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ క్లాప్ వాహనాల లోడర్లు గురువారం వాహనాల యార్డు వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో అందరికీ రెండు నెలల వేతనాలు బకాయిలుంటే, అనకాపల్లి జోన్‌లో మాత్రం మూడు నెలలుగా వేతనాలు లేవని వాపోయారు. అయినప్పటికీ అధికారులు కానీ, కాంట్రాక్టర్ కానీ పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తక్షణమే వేతనాలు చెల్లించకుంటే సోమవారం నుంచి చెత్త సేకరణ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లాప్ లోడర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, భారతి, భాస్కరరావు, భవానీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 2,732 మంది హాజరు

అనకాపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఉదయం, మధ్యాహ్నం కలిపి మొత్తం 2,732 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియల్ అధికారి సుజాత తెలిపారు. 72 మంది గైర్హాజరయ్యారన్నారు. ఉదయం జరిగిన పరీక్షకు 1,194 మంది హాజరు కావాల్సి ఉండగా, 1,165 మంది మాత్రమే హాజరయ్యారు. 29 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 1,610 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 1,567 మంది హాజరయ్యారు. 43 మంది హాజరు కాలేదని తెలిపారు.

దివ్యాంగుల గుర్తింపునకు ఇంటింట సర్వే



సర్వే నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ బృందం

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : హైకోర్టు లీగల్ సెల్ అథారిటీ సూచనల మేరకు గవరపాలెంలో గురువారం దివ్యాంగుల గుర్తింపునకు ఇంటింట సర్వే నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ టీమ్ ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. దివ్యాంగ పిల్లలను గుర్తిస్తూ నమోదు చేస్తున్నారు. అంగన్‌వాడీ, ఏఎన్ఎం, లీగల్ సహాయకులు సంయుక్తంగా ప్రతి ఇంటికి వెళుతున్నారు. జిల్లా పదవ న్యాయమూర్తి శ్రీవిద్య సూచనల మేరకు ఈ సర్వేను వేగవంతం చేస్తున్నామని ఇంటిగ్రేటెడ్ బృంద సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కరుణ, ఆశ వర్కర్లు ఎస్.లక్ష్మి, ఎస్‌డబ్ల్యూడబ్ల్యూ సిబ్బంది పుష్ప, లీగల్ సహాయకులు శ్రీకాంత్, కుసుమ, వనజ, అనిత, కుమారి, అరుణ, సుబ్బలక్ష్మి, శైలజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆగడాలు అరికట్టాలి : ఐద్వా వినతి



సీఐకు వినతి పత్రం అందిస్తున్న మహిళలు, ఐద్వా ప్రతినిధులు

పరవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ఏపీ టిడ్కో గృహ సముదాయం వద్ద ఆకతాయిల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని తక్షణమే అరికట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం కోరారు. ఈ మేరకు గురువారం గృహ సముదాయంలో నివాసం ఉంటున్న మహిళలతో కలిసి పరవాడ సీఐ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. రాత్రి వేళల్లో తాగొచ్చి తలుపులు కొట్టడంతో పాటు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే, మత్తులో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వివరించారు. గృహాల్లో కొంతమంది బ్యాచిలర్స్ అద్దెకు ఉంటూ హంగామా చేస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు అన్నపూర్ణ, సూరమ్మ, సీత, లావణ్య, ప్రియ, రాహేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 112 మంది ఉద్యోగాలకు ఎంపిక

సబ్బవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల విద్యార్థులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి 415 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నక్కపల్లిలోని హెట్రో ఫార్మా కంపెనీ, అచ్యుతాపురంలోని యెకొహమా టైర్స్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు జరపగా 112 ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి తెలిపారు. వీరిలో తమ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ఉన్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులు ఐ.నరేష్, ఎస్.సాయికుమార్, శ్రావణ్‌కుమార్, జేకేసీ కో-ఆర్డినేటర్ బి.శంకర్, కె.దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే పెరేడ్‌కు హాజరైన విద్యార్థినికి సత్కారం



విద్యార్థిని సత్కార సభలో ఏఎంఏఎల్ కళాశాల యాజమాన్యం

కొత్తూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్‌సీసీ ఆర్మీ విభాగానికి చెందిన కేతిరెడ్డి సత్యశ్యామల ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్‌కు హాజరైన సందర్భంగా కళాశాల యాజమాన్యం గురువారం సత్కరించింది. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ సదరు విద్యార్థినిని అభినందించి రూ.ఐదు వేల నగదు, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ కార్యదర్శి తమ్మిన రఘుబాబు, కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, అధ్యక్షుడు కొల్లూరు ఎస్ఎన్ మంగరాజు, కోశాధికారి పెంటకోట శ్రీను పాల్గొన్నారు.

సుందరయ్యపేటలో క్యాన్సర్ నివారణపై అవగాహన

కొత్తూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం సుందరయ్యపేటలో క్యాన్సర్ నివారణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తగరంపూడి సెక్టార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో శశికళ, సూపర్‌వైజర్ లక్ష్మి హాజరై కిశోర బాలికలకు, తల్లులకు క్యాన్సర్ లక్షణాలు, ఈ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. రొమ్ము, గర్భసంచి, నోటి క్యాన్సర్‌లు ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయని, అవి రాకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య సంబంధ విషయాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

» ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో అధికారులకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశం

» జీవీఎంసీ పాఠశాలలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల (మెయిన్)లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కౌంటర్లు, బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయకృష్ణన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ విషయంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ అన్ని డోర్‌లు క్లోజ్ చేసి సీల్ వేయాలని, ఒక డోర్ మాత్రమే ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం బ్యాలెట్ బాక్స్‌లు తీసుకొని వచ్చే బస్సుల రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. వచ్చిన బ్యాలెట్ బాక్స్‌లను వెంటనే విశాఖపట్నం స్ట్రాంగ్ రూమ్‌నకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయీషా, అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, ఎలక్షన్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

» వైద్య సిబ్బందికి డీఎంహెచ్‌వో రవికుమార్ ఆదేశం

» పరవాడ పీహెచ్‌సీ తనిఖీ » రోగుల వివరాలు, వైద్య సేవలపై ఆరా



ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రవికుమార్

పరవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రవికుమార్ సూచించారు. పరవాడ పీహెచ్‌సీని గురువారం ఆయన తనిఖీ చేశారు. రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓపీ, మందుల గదితో పాటు ల్యాబ్‌లను తనిఖీ చేశారు. అనంతరం వైద్యాధికారులు హారిక, జయశ్రీ కరిష్మాలతో మాట్లాడుతూ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మందుల కొరత లేకుండా చూసుకుంటూనే, రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయండి

» లంకెలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీఈవో దిశానిర్దేశం



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అప్పారావునాయుడు

లంకెలపాలెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పరీక్షల్లో అనుసరించాల్సిన విధానాలను వివరించారు. ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు. అనంతరం పలువురికి ప్రశ్నలు వేయగా, సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు

అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలను ఉల్లంఘించి అధిక లోడుతో వాహనాలు రాకపోకలు సాగిస్తే ఆయా యజమానులపై చర్యలు తప్పవని జిల్లా రవాణా అధికారి మనోహర్ గురువారం స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రైవేటు బస్సులు, ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తే ఆయా వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులన్నీ పక్కాగా కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్, కార్లు తదితరాల్లో ప్రయాణించేవారు సీటు బెల్టులు ధరించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం ఉండదని వివరించారు.

21న పరవాడ మండల సమావేశం

పరవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 21న నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో కె.ధర్మారావు తెలిపారు. ఎంపీపీ పైలా వెంకట పద్మలక్ష్మి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు హాజరు కానున్నారన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

'క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు'



నాంది ఫౌండేషన్ అందించిన స్పోర్ట్స్ కిట్‌లతో విద్యార్థులు

తుమ్మపాల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : విద్యతో పాటు క్రీడలపై కూడా విద్యార్థులు ఆసక్తి కనపరచాలని తుమ్మపాల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శంకరరావు అన్నారు. నాంది ఫౌండేషన్ ప్రతినిధులు అందించిన స్పోర్ట్స్ కిట్‌లను గురువారం విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడల్లో రాణించేవారికి మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులతో పాటు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెతకంశెట్టి బలరాం, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

» సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించండి

» శత శాతం ఇంటి పన్ను వసూలు లక్ష్యం కావాలి

» కార్యదర్శులకు డీపీవో శిరీషారాణి ఆదేశం



సబ్బవరంలో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో శిరీషారాణి

సబ్బవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల పరిశుభ్రతకు అంతా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆర్.శిరీషారాణి సూచించారు. మండలంలోని అసకపల్లి, పైడివాడ అగ్రహారం, సబ్బవరం సంపద కేంద్రాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు సంపద కేంద్రాకు తరలించాలన్నారు. ఇష్టారాజ్యంగా చెత్తను పారబోస్తే చర్యలు తప్పవన్నారు. రోజువారీ చెత్తను సేకరించేందుకు వస్తున్న పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ సేకరించిన చెత్తను నేరుగా విశాఖలోని చేపలుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. అదే విధంగా మండలంలో ఇంటి పన్ను శతశాతం వసూలు చేసేలు చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు ఆదేశించారు వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ విష్ణుకుమార్, స్థానిక కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పిసినికాడ జాతీయ రహదారిపై కారును ఢీకొన్న లారీ : తప్పిన ప్రమాదం



నుజ్జయిన కారు ముందుభాగం

కొత్తూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం పిసినికాడ జాతీయ రహదారిపై లారీ ఢీకొన్న సంఘటనలో కారు ముందు భాగం నుజ్జయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాలివి. విశాఖపట్నం మాధవధారకు చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో నర్సీపట్నంలో ఓ కార్యక్రమానికి గురువారం వెళ్లి తిరిగి వస్తున్నారు. పిసినికాడ సమీపానికి చేరేసరికి వెనుక నుంచి వస్తున్న హర్యానాకు చెందిన లారీ ఢీకొంది. ఈప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతింది. అయితే ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పొక్లైనర్ సహాయంతో వాహనాలను పక్కకు తీయించారు. దీంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది.

కోడిపందేలపై పోలీసులు దాడి : ముగ్గురిపై కేసు

పరవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : రావాడ పంచాయతీ పరిధి బొట్టవానిపాలెం శివారులో గురువారం కోడి పందేలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేశారు. పందేలు ఆడుతున్న చప్పిడి దుర్గాప్రసాద్, దేవర అశోక్‌కుమార్, పోలవరపు మూర్తిలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2050నగదుతో పాటు రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్టు సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

» ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు



ఉపాధ్యాయులతో కలిసి సంఘీభావం తెలుపుతున్న చిరంజీవిరావు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్సీ కౌన్సిల్ విప్ వేపాడ చిరంజీవిరావు తెలిపారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎన్నికలపై గురువారం ఇక్కడ జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎన్నో కీలకమైన శాఖలు ఉన్నప్పటికీ విద్యాశాఖను తీసుకొని మంత్రి లోకేశ్ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు తీవ్రంగా ఉన్నా ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరికీ జీతాలు, విశ్రాంత ఉపాధ్యాయులకు పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే పీఆర్సీ ప్రకటించి ఐఆర్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మను గెలిపించి తనకు మంచి తోడు ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులకు నష్టం కలిగే ఏ చర్యలు చేపట్టలేదన్నారు. డాక్టర్ ఎం.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంపాల వెంకటరమణ, నక్కా శ్రీనుబాబు, ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాస్త్రి, రవీంద్రబాబు, ఏపీటీఎఫ్ ప్రతినిధులు బి.వెంకటపతిరాజు, తమరాన త్రినాథ్, కొణతాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అమ్మవార్ల తీర్థాల సందడి



దుర్గమాంబ, కుంచాలమ్మతల్లికి పూజలు

పరవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : కలపాక పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత దుర్గమాంబ పండుగ గురువారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేకుజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. అమ్మవారిని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సర్పంచ్ బొండా కనకారావు, మాజీ సర్పంచ్ ఇందల వరహాలమ్మ, నాయకులు ఇందల కొండలరావు, నగిరెడ్డి చిన్నారావు, సప్ప సన్యాసిరావు, సప్ప వెంకునాయుడు, గొర్లె శ్రీనివాస్‌లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మరిశవానిపాలెంలో దుర్గమాంబ పండుగ, రావాడ శివారు బొట్టవానిపాలెంలో మరిడిమాంబ పండుగను వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

గొర్లివానిపాలెంలో..

సబ్బవరం : మేజర్ పంచాయతీ సబ్బవరం శివార గొర్లివానిపాలెంలో కుంచాలమ్మ, మంచాలమ్మ, బంగారమ్మ తీర్థాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకులను సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరవాడ/లంకెలపాలెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) :పెదముషిడివాడ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం రెండున్నర వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. ఈ కారణంగా పెదముషిడివాడ, కన్నూరు, మంత్రిపాలెం, లంకెలపాలెం, గొన్నవానిపాలెం, ఈ-మర్రిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని వివరించారు. అలాగే, లంకెలపాలెం పరిధి పెదముషిడివాడ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం సరఫరాను నిలిపివేయనున్నామన్నారు. ఈ కారణంగా ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు లంకెలపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీలు, గొన్నవానిపాలెం, ఇ-మర్రిపాలెం, వినాయకనగర్, శ్రీరామ్‌నగర్, మంత్రిపాలెం, కన్నూరు, మడకపాలెం, పెదముషివాడ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందన్నారు.

14 మద్యం బాటిళ్లతో మహిళపై కేసు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి రామాపురం సమీపంలోని డీబీ కాలనీ వద్ద బుధవారం రాత్రి ఓ మహిళ నుంచి 14 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. డీబీ కాలనీకి చెందిన గానుగుల దేవి మద్యం బాటిళ్ల కొనుగోలు చేసి కాలనీకి వెళ్తుండగా తనిఖీ చేయగా బయటపడ్డాయన్నారు.

టీడీపీ నాయకుడు చిన్నాపై చర్యలు తీసుకోవాలి

పరవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ పరవాడ మండల శాఖ అధ్యక్షుడు వియ్యపు చిన్నాపై పార్టీ అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వెన్నెపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గొంప మారునాయుడు, పైలా వరలక్ష్మి, లోకిరెడ్డి అబి సన్యాసినాయుడు కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వియ్యపు చిన్న వైసీపీ నాయకులతో తిరుగుతున్నారని ఆరోపించారు. ఇతని వ్యవహారశైలిపై గతంలో సీనియర్లు పిర్యాదు చేశారన్నారు.



రహదారి భద్రతపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్‌కుమార్



వాహనదారులతో మాట్లాడుతున్న పాడేరు ఎస్‌డీపీవో షేక్ షహబాద్ బాషా

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

» కలెక్టర్ దినేశ్‌కుమార్ ఆదేశం

పాడేరురూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రహదారి నిబంధనలపై అన్ని వర్గాల వారికి అవగాహన కల్పించి ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రహదారి భద్రతపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదాల నివారణకు అన్ని చ ర్యలు తీసుకోవాలన్నారు. రహదారిలో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమాచార నివేదికలను ఎ ప్పటికి అప్పుడు అందించి కేసుల పరిష్కార చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, వైద్య, రవాణా త దితర శాఖలు పరస్పర సహకార సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జాతీయ రహదారి పనులు చేపడుతున్న చోట్ల తాత్కాలిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కూడళ్లలో హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ప్రదేశాలలో పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి వాహనాల సమస్యను నివారించాలని, అనధికార ప్రాంతాల్లో వాహనాలను పార్కింగ్ చేసిన వారికి జరిమానాలు విధించాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి అంచుల కోతకు గురైన ప్రాంతాలను గుర్తించి మట్టి, కంకరతో పూడ్చాలని కోరారు. రహదారుల ఇరువైపులా పొదలు, మొక్కలు తొలగించాలని ఆదేశించారు. అవసరమైతే రహదారి భద్రతా నిధులను వినియోగించాలని సూచించారు. .ఫిబ్రవరి, మార్చి సీజన్‌లో రహదారి ప్రమాద మరణాలు తగ్గేలా చూడాలన్నారు. తదుపరి ఆర్‌అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజనీరు కన్వీనర్‌గా రహదారి భద్రతా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పీ ధీరజ్, జిల్లా రవాణాధికారి లీలాప్రసాద్, ఎంవీఐ కోడి వాసు, జిల్లా ప్రజారవాణాధికారి టి. ఉమామహేశ్వరరెడ్డి, డీసీహెచ్ఎస్ కె.కృష్ణారావు, డాక్టర్.నర్సింహరావు, ఆర్అండ్‌బీ డీఈఈ, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ పాపినాయుడు

అరకులోయలో అవగాహన ర్యాలీ

అరకులోయ: మద్యం సేవించి వాహనాలు నడపరాదని పాడేరు ఎస్‌డీపీవో షేక్ షహబాద్ బాషా సూచించారు. గురువారం అరకులోయలో ద్విచక్రవాహనదారులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డీపీఓ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతూ బైక్‌లపై ముగ్గురు చొప్పున ప్రయాణించరాదన్నారు. అతివేగంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందిన అ రకులోయలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సహకరించాలని కోరారు. హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ నుంచి ట్రైబల్ మ్యూజియం వరకు 200 మంది బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ,ఎస్ఐలతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

డుంబ్రిగుడ: మండలంలోని అరకు-పాడేరు ప్రధాన రహదారి జైపూర్ జంక్షన్‌వద్ద గురువారం స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ పాపినాయుడు వాహనదారులతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. లైసెన్స్‌తోపాటు, వాహనాల సీబుక్ ఉండాలన్నారు. హెల్మెట్ కచ్చితంగా ఉండాలన్నారు. అలాగే స్పీడ్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ చేసినా చర్యలు తప్పవని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పపాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ గుర్తింపుతోనే పథకాలు



రైతు సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏవో నీలవేణి

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రైతులకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించాలంటే అగ్రి స్టాక్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నీలవేణి చెప్పారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూమి పట్టాదారుపాస్ పుస్తకం, వన్ బీ అడంగల్, ఆధార్ కార్డు తేవాలన్నారు. ప్రత్యేక గుర్తింపు పొందిన రైతులకు మా త్రమే పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఈనెల 25 లోగా నమోదు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'విద్యార్థిని ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించలేదు'

కొయ్యూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పలకజీడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మానిక శుభలక్ష్మి ఆరోగ్య విషయమై పాఠశాల యామాన్యం కానీ, అధికారులు కానీ ఎటువంటి నిర్లక్ష్యం వహించలేదని సహాయ గిరిజన సంక్షేమ శాఖాధికారి (ఏటీడబ్ల్యువో) క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 'ఆంధ్రజ్యోతి'లో 'ఆశ్రమ విద్యార్థికి అస్వస్థత' శీర్షికన వచ్చిన కథనానికి ఏటీడబ్ల్యువో స్పందించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య స్థితిగతులు తెలలుసుకుని వైద్య సేవలకు తరలించేలా పాఠశాల సిబ్బందిని చిన అగ్రహారం పంపుతున్నట్టు తెలిపారు. అలాగే, తాను పలకజీడి పాఠశాలను సందర్శించినట్టు చెప్పారు. శుభలక్ష్మి క్రిస్మస్ సెలవులకు స్వగ్రామమైన జీకే వీధి మండలం చిన అగ్రహారం వెళ్లి సెలవులు అ నంతరం తిరిగి పాఠశాలకు హాజరు కాకపోవటంతో పలుమార్లు పాఠశాల హెచ్‌ఎం, డిప్యూటీ వార్డెన్ విద్యార్థిని తల్లితండ్రులకు ఫోన్ చేసి శుభలక్ష్మిని వెంటనే పంపాలని కోరారన్నారు. విద్యార్థినికి వైద్య సేవలందిస్తామని కోరినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ నేపథ్యంలో శుభలక్ష్మి తల్లితండ్రుల నుంచి లిఖిత పూర్వకంగా తీసుకుని డిప్యూటీ వార్డెన్ వచ్చారని ఏటీడబ్ల్యువో తెలిపారు.

'గాదె'కు మద్దతుగా ప్రచారం



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పీఆర్‌టీయూ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ గోపీనాథ్

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదే శ్రీనివాసుల నాయుడుని గెలిపించాలని పీఆర్‌టీయూ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ డి. గోపీనాథ్ కోరారు. గురువారం స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతోపాటూ సీలేరు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, అభివృద్ధికి గాదే శ్రీనివాసుల నాయుడు ప్రత్యేక కృషి చేశారన్నారు. ఆయన కృషి ఫలితంగానే సీఆర్‌టీల రెగ్యులైజేషన్ చేశారన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల పదోన్నతులు, సీఆర్‌టీల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ అభ్యర్థి గాదేకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కాలేశ్వరరావు, జి. అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కేవీ రమణ పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందించాలని ఆందోళన



జాతీయ రహదారి అధికారులతో మాట్లాడుతున్న బాధిత రైతులు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి):రంపుల ఘాట్‌లో జాతీయ రహదారి విస్తరణలో కాఫీ, మిరియాల తోటలను నష్టపోయిన తమకు తక్షణమే పరిహారం చెల్లించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. గురువారం రంపుల ఘాట్‌లో బాధిత రైతులు జాతీయ రహదారి నిర్మాణ పనులను అడ్డుకుని ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం రంపుల ఘాట్ విస్తరణలో 40 మంది రైతులు కాఫీ, మిరియాలు, సిల్వర్ ఓక్ తోటలను నష్టపోయారన్నారు. జాతీయ రహదారులు, రెవెన్యూ సర్వేర్లు, అధికారులు నివేదికలు రూపొందించి 2024 డిసెంబరు నాటికి పరిహారం నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చినా, నేటి అందలేదని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో జాతీయ రహదారి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు సమస్య తీసుకువెళ్లి పరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వసుపరి తిమోతి, ప్రసాద్, త్రిమూర్తులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ ప్రత్యేక గుర్తింపు నంబర్

పాడేరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రతీ రైతు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక గుర్తింపు నంబరు కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్. నందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని ప్రతీ రైతుకు 11 అంకెలతో ప్రత్యేక గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలను నమోదు చేస్తున్నట్లు చెప్పారు. రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు ఈ ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఆధార్, ఆధార్‌తో అనుసంధానించి ఉన్న ఫోన్ నంబరు, పట్టాదారు పాస్ పుస్తకంతో సంప్రదించాలని కోరారు. రైతుకు ఈ గుర్తింపు నంబర్ ఉంటేనే భవిష్యత్తులో పీఎం.కిసాన్, రైతు భరోసా, విత్తన రాయితీ, పంట బీమా, ధాన్యం కొనుగోలు, పంట రుణాలు, యంత్ర పరికరాలు, ఎరువులు తదితర సేవలు అందుతాయన్నారు. భూమి ఉన్న ప్రతీ రైతు ఈ నెల 28వ తేదీ లోగా 11 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు నంబరు పొందాలని ఆయన సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జి.మాడుగుల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : నేడు శుక్రవారం మండల పరిధి గ్రామాలకు విద్యుత్ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ఆ శాఖ డీఈఈ అప్పారావు తెలిపారు. పాడేరు నుంచి జి.మాడుగుల వరకు విద్యుత్ పోల్స్ అమరచడం పనులు నేపథ్యంలో విద్యుత్ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్టెమితో హృద్రోగులకు భరోసా

» కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్



స్టెమి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్, తదితరులు

పాడేరురూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్టెమి చికిత్స విధానంతో హృద్రోగులకు భరోసా లభిస్తుందని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం ఆయన కలెక్టర్ సమావేశ మందిరంలో స్టెమి పోస్టర్లను, టెనెక్ట్ ప్లేస్ ఇంజక్షన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛాతీ నొప్పి, భుజం లాగటం, ఆకస్మిక ఆయాసం, గుం డె దడ, స్పృహ కోల్పోవటం తదితర లక్షణాలుంటే వెంటనే ఆస్ప త్రికి వెళ్లి చూపించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో టెనెక్ట్ ప్లేస్ ఇంజక్షన్ చేయించుకుంటే ఆకస్మిక మరణం నుంచి దూరం కావచ్చన్నారు. అనంతర చికిత్సకు సమయం వీలవుతుందని వివరించారు. అత్యవసర సమయంలో రోగులకు ఈ ఇంజక్షన్ ద్వారా ప్రాణాపాయం తప్పుతుందన్నారు. ఇంజక్షన్ అన్ని సెకెండరీ ఆస్పత్రులైన మెడికల్ కళాశాల, జీజీహెచ్, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులలో అం దుబాటులో ఉందన్నారు. సుమారు రూ. 45 వేలు విలువ చేసే ఈ ఇంజక్షన్ ఉచితంగా అందించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పీ ధీరజ్, డీసీహెచ్‌వో కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గాదిగుంటలో వైద్య శిబిరం

జి.మాడుగుల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నుర్మతి పంచాయతీ గాదిగుంటలో ఏపీఎండీసీ ఆరోగ్య రథం ద్వారా వైద్యశిబిరం ఏర్పాటుచేసినట్టు స్థానిక వైద్యాధికారి రమేశ్ తెలిపారు. 47 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ధనలక్ష్మి, పి.జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నందీశ్వరుడి జాతర రేపు

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోర్రా పంచాయతీ కేంద్రంలో ఈనెల 15న నందీశ్వరుడి జాతర మహోత్సవాలను నిర్వహించనున్నట్టు గ్రామ సర్పంచ్ అర్జున్, ఎంపీటీసీ సభ్యురాజు విజయ, ఉప సర్పంచ్ మాలిక్ తెలిపారు. ఏటా ఈ జాతర మహోత్సవాలను గిరిజన సంప్రదాయ రీతిలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జా తర జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేశ్, బుల్లిబాబు, సువర్ణ పాల్గొన్నారు.



అరకులో శిక్షణకు హజరైన పెసా కమిటీ, స్థానిక సంస్థల ప్రతినిధులు



పెదబయలులో మాట్లాడుతున్న ఎంపీడీవో పూర్ణయ్య

పెసా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పెసా చట్టంపై కమిటీ సభ్యులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎంపీడీవో వై. ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పెసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెసా చట్టం పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఈవోఆర్‌డీ పాపారావు పాల్గొన్నారు.

అరకులోయ: పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు స్థానిక ఎంపీడీవో లవరాజు తెలిపారు. రెండు బ్యాచ్‌లకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీపీ ఉషారాణి అధ్యక్షతన పెదలబుడు, పద్మాపురం గ్రామపంచాయతీల పరిధిలోని సర్పంచులతో పాటు ఎంపీటీసీలు, పెసా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. ఈ నెల 22 వ తేదీ వరకు శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు.

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

డుంబ్రిగుడ: అందరి సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్ స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయ సమవేశ మందిరంలో పెసా, గ్రామైక్య సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రా మాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈమేరకు ప్రణాళికను రూపొందించేందుకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవోఆర్డీ విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం పెసా చట్టం అమలులోకి తీసుకువచ్చినట్టు స్థానిక ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు తెలిపారు. తాజాగా ఎన్నికైన పెసా కమిటీ నాయకులు, డ్వాక్రా మహిళలకు ఈ చట్టంపై శిక్షణ తరగతులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్స్ బోధిస్తున్న అంశాలను అమలు చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెదబయలు:పెసా కమిటీల ప్రతినిధులకు స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు స్థానిక ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య తెలిపారు. గత నెలలో మండలంలో ఎన్నికైన 200 మంది పెసా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శుల్లో ఈ శిక్షణకు 190 మంది హజరయ్యారని తెలిపారు. 25 తేదీ వరకు మండలంలోని 23 పంచాయతీల సర్పంచ్,వార్డు సభ్యులు ఎంపీటీసలు, జడ్పీటీసీ, ఎంపీపీ, డ్వాక్రా సంఘాల అధ్యక్షులకు ఈ శిక్షణ తరగతులు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ విస్తరణ అధికారినరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాల్లో విద్యుత్ వెలుగులు

»ఆనందంలో థింసా నృత్యం చేసిన గిరిపుత్రులు



విద్యుత్ వెలుగులుతో నృత్యం చేస్తున్న గిరిజనులు

అనంతగిరి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల రొంపల్లి పంచాయతీ బూరిగ, చినకోనేల గ్రామాలకు గురువారం రాత్రి విద్యుత్ వెలుగు వచ్చింది. దీంతో ఆయా గిరినసులు థింసా నృత్యాలను చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల నుంచి ఆయా గ్రామాలు గిరిజనులు చీకట్లోనే జీవించేవారు. వారు అనుభవించిన నరకయాతనపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ప్రభుత్వం, అధికారులు స్పందించారు. బూరిగ, చినకోనేలతో పా టుగా ఎస్ఆర్‌పురం పంచాయతీ రాయిపాడు, బొంగిజ, డెంజనివలస, చీమిడివలస, పెద్దవలసగ్రామాల్లో స్తంభాలను ఏర్పాటు చేసి, లైన్ వేశారు. ఇంటింటికీ విద్యుత్ మీటర్లను అమర్చి విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దీంతో గిరిజనులంతా ఒకచోటచేరి సంప్రదాయ థింసా నృత్యాలను చేసి కలెక్టర్ దినేశ్‌కుమార్, విద్యుత్‌శాఖ అధికారులకు, సీపీఎం నాయకుడు గోవిందరావు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

పంప్డ్ స్టోరేజ్ నిర్వాసితులకు అన్యాయం చేస్తే ఊరుకోం

» దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యుడు మాణిక్యం



దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యడు మాణిక్యం

సీలేరు, ఫిబ్రవరి 13 , (ఆంధ్రజ్యోతి): మన్యంలో పలు ప్రాజెక్టుల నిర్మాణంతో నిర్వాసితులయ్యే వారికి అన్యాయం చేస్తే ఊరుకోమని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటీ సభ్యుడు సమిరెడ్డి మాణిక్యం హెచ్చరించారు. జీకేవీధి మండలం సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంప్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమిరెడ్డి మాణిక్యం మా ట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రాజెక్టుల వలన నిర్వాసితులయ్యే వారికి ప్రభుత్వం ఆదుకోకుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. సీలేరు వద్ద పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఈప్రాజెక్టు తో నష్టపోతున్న నిర్వాసితులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం జెన్‌కో ఆదుకోవాలని, లేకుంటే పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదేవిదంగా జలవిద్యుత్ కేంద్రం నిర్మించే పార్వతీనగర్ గ్రామస్థులను కూడా పూర్తిస్థాయిలో ఆదుకోవాలని మాణిక్యం డిమాండ్ చేశారు. సీలేరు పరిసరప్రాంతాలను 99 సంవత్సరాలు లీజ్‌కు తీసుకున్న ఏపీ జెన్‌కో లీజ్ అగ్రిమెంట్‌లో ఏ అంశాలున్నాయో అన్న అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. సీలేరు జలవిద్యుత్ కేంద్రం నిర్మాణంతో నిర్వాసితులుగా మారిన జోన్నమామిడి, చల్లనిశిల్ప గ్రామాలను ఇప్పటికైనా జెన్‌కో యాజమాన్యం ఆదుకోవాలన్నారు. దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడా ఆనందరావు మాట్లాడుతూ సీలేరులో నూతనంగా నిర్మించనున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో ఈప్రాంత గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం, మార్కురాజు, మల్లేశ్వరరావు, సీలేరు, దుప్పిలివాడ, ధారకొండ, గుమ్మిరేవుల పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

గిరిజన యువత క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ అనుషదేవి, సర్పంచి మహేశ్వరి

చింతపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గిరిజన యువత క్రీడల్లో రాణించాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. గురువారం తాజంగి పంచాయతీ కేంద్రంలో ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టో ర్నమెంట్‌ని సర్పంచి మహేశ్వరితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంచుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ లభిస్తుందన్నారు. ఈ క్రమంలో యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో పలు పంచాయతీ పరిధిలోనున్న క్రీడాకారులుపాల్గొంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గెమ్మెలి రవి, నిర్వాహకులు కౌషిక్, సురేంద్ర, సాగర్, గ్రామ పెద్దలు శెట్టి శంకరరావు, ఉగ్రంగి లక్ష్మణరావు, పలాసి రామారావు, మొశ్య నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సరోజిని నాయుడు స్ఫూర్తి ప్రదాత



సరోజిని నాయుడు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, గిరిజనులు

కొయ్యూరు, ఫిబ్రవరి 13(ఆం ధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధులు సరోజిని నాయుడు సేవలు చిరస్మరణీయమని హెల్ప్ రూరల్ డె వలప్‌మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గుమ్ములూరి శ్రీనుబాబు అన్నారు. గురువారం కొత్తపల్లిలో విశాఖలోని నెహ్రూ కేంద్రం, హెల్ప్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్తంగా సరోజిని నాయుడు జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సరోజినాయుడు స్వాతం త్ర్య ఉద్యమంలో ముఖ్య పా త్ర వహించారని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచి చంద్రరావు, ఎంపీటీసీ సభ్యురాలు సత్యవాణి, మాజీ సర్పంచ్ దేవుడు,హెచ్‌ఆర్‌డీఎస్ కోఆర్డినేటర్ భగవాన్ పాల్గొన్నారు.

పెదగొంది గిరిజనులకు అన్నదానం



గిరిజనులకు వడ్డిస్తున్న విద్యార్థులు

చింతపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంబసింగి పంచాయతీ పెదగొంది గ్రామంలో గిరిజనులకు స్థానిక కింగ్స్ ఆర్మీ విద్యార్థులు గురువారం అన్నదానం చేశారు. ఆర్మీ పాఠశాలలో చదువుతున్న ఆరు, ఏడు తరగతుల విద్యార్థులు గ్రామాన్ని సందర్శించారు. తొలుత స్థానిక గిరిజనుల జీవన విధానం, ఆదివాసీల ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వంట చేసిన ఆహారాన్ని విద్యార్థులు గిరిజనులకు వడ్డించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డెన్నీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సామాజిక బాధ్యత తెలియజేయడానికి ఈ అన్నదాన కార్య క్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి జోసెఫ్, డీన్ అమర్‌జిత్, ఉపాధ్యాయులు దివ్య, డేవిడ్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాలు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలువురు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 24వ వార్డుకు చెందిన పెట్ల రాజుకి రూ.50 వేలు, నాతవరం మండలం మాధవనగరానికి చెందిన ఘంటా సాయికి రూ.1.10 లక్షలు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరయ్యాయి. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటి వరకు 18 మందికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో నాతవరం టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

'సాగు భూముల వివరాలు ఆన్‌లైన్ చేస్తేనే పథకాలు'



లింగంపేటలో భూముల రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పిస్తున్న ఏడీ శ్రీదేవి

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ప్రతి గ్రామంలో ఈనెల 25వ తేదీలోగా వ్యవసాయాధికారులు, సిబ్బంది ద్వారా రైతులు తమ భూముల వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని నర్సీపట్నం డివిజన్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ టి.శ్రీదేవి సూచించారు. గొలుగొండ మండల లింగంపేట, చోద్యం, కొత్తమల్లంపేట తదితర గ్రామాల్లో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భూములు ఆన్‌లైన్‌లో రిజస్టర్ కాకుంటే సంక్షేమ పథకాలు, రాయితీ రుణాలు వంటివి పొందే అవకాశం ఉండదన్నారు. వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చేతి పంపు ఏర్పాటు చేయాలి

నాతవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నాతవరం శాఖా గ్రంథాలయంలో తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ ఆవరణలో వివిధ రకాల మొక్కలు ఉన్నాయన్నారు. నీరు లేక అవి ఎండిపోతున్నట్టు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయం పక్కనే గ్రంథాలయం ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని వాపోయారు.

భూముల రీ సర్వేలో తప్పులు దొర్లితే చర్యలు

▸ రెవెన్యూ సిబ్బందికి ఆర్డీవో రమణ ఆదేశం ▸ గుండుపాలలో రీ సర్వే పరిశీలన ▸ హద్దులు పక్కాగా ఉండాలని సూచన

గొలుగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : భూముల రీ సర్వేలో తప్పులుదొర్లితే కఠిన చర్యలు తప్పవని నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని గుండుపాల గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వేను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వేల్లో సరిహద్దుదారులకు ముందస్తుగా నోటీసులు అందించాలన్నారు. నర్సీపట్నం డివిజన్‌లో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కో మండలంలో ఒక్కో రెవెన్యూ గ్రామంలో రీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో ఆరు నెలల్లో రీ సర్వే పూర్తిచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. రైతులకు పక్కాగా హద్దులు నిర్ణయించాలని, రైతులు అందుబాటులో ఉన్నప్పుడే రీ సర్వే చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, రీ సర్వే డీటీ కొండబాబు, సర్వేయర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుండుపాలలో భూముల రీ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రమణ

ఇంటి పన్నుల బకాయిలపై ప్రత్యేక దృష్టి

▸ కార్యదర్శులకు ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆదేశం



కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో సీతామహాలక్ష్మి

మాకవరపాలెం, ఫిబ్రవరి 13 : పంచాయతీల్లో ఇంటి పన్నుల బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యదర్శులకు ఎంపీడీవో సీతామహాలక్ష్మి సూచించారు. గురువారం ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటైన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేసవి ప్రారం భం కానున్న తరుణంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడెక్కడ చేతిబోర్లు పనిచేయడం లేదో గుర్తించాలన్నారు. అలాగే మురుగు, పారిశుధ్య సమస్యలు ఉంటే వెంటనే స్పందించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.

అధిక ధరలకు మద్యం అమ్మకాలపై ఆగ్రహం

▸ మాకవరపాలెంలో మద్యం దుకాణానికి తాళం వేసిన మందుబాబులు



మాకవరపాలెంలో మద్యం షాపునకు తాళం వేసిన దృశ్యం

మాకవరపాలెం, ఫిబ్రవరి 13 : (ఆంధ్రజ్యోతి) : అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ పలువురు మాకవరపాలెంలో గురువారం ఆందోళనకు దిగారు. ఈ మేరకు మూడు గంటలపాటు షాపును మూసివేయించారు. పాత ధరలకే అమ్మకాలు జరపాలని షాపు యాజమానులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మద్యం బాటిల్‌పై ఉన్న ధరకంటే పది రూపాయలను అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో చేసేది లేక షాపు యజమానులు గరిష్ట చిల్లర ధరకు మద్యం అమ్మకాలు చేపడతామని చెప్పడంతో వారంతా శాంతించారు. అనంతరం యథావిధిగా మద్యం అమ్మ కాలు సాగాయి.

గునుపూడి హైస్కూల్ విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ

నాతవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గునుపూడి హైస్కూల్ విద్యార్థులు రెండు వందల మందికి ఎన్ఆర్ఐ పోలుపర్తి శ్రీనివాస్ సమాకూర్చిన భోజనం ప్లేట్లను గురువారం హెచ్ఎం టి.శివజ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ భోజనం ప్లేట్లతో పాటు పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్‌ను కూడా వితరణగా అందజేశారని కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ నీలం సత్యవతి, వైస్ ఛైర్మన్ శరభాచారి, మాజీ సర్పంచ్ సుర్ల స్వామినాయుడు, మాజీ ఎంపీటీసీ చింతకాయల వెంకటశివ , సీఆర్పీ పోలుపర్తి నాగేశ్వరరావు, గవిరెడ్డి జ్యోతి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఐ శ్రీనివాస్ సమకూర్చిన పేట్లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పల్లావూరులో భూ కబ్జాపై ఫిర్యాదు



సూర్యచంద్రకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : గొలుగొండ మండలం సీహెచ్.నాగాపురం శివారు పాతపల్లావూరులో వ్యాటర్ ట్యాంకు వద్ద భూమిని కబ్జాచేశారని, తక్షణమే దానిని కాపాడాలని గ్రామానికి చెందిన పలువురు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ నాయకుడు, బీసీ కార్పొరేష్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్రను కోరారు. ఈ మేరకు గురువారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో సర్వే నంబర్ 39లో ముప్పై సెంట్ల స్థలాన్ని పెద్దలు గ్రామంలో బడి, గుడి, వ్యాటర్ ట్యాంకు కోసం ఇచ్చారన్నారు. గ్రామానికి చెందిన వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రయంలో జనసేన మండల నాయకులు రేగుబళ్ల శివ, గండెం దొరబాబు, సలాదుల ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సరోజిని నాయుడుకు ఘన నివాళి

నర్సీపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : దేశ స్వాతంత్ర్యానికి సరోజిని నాయుడు ఎన లేని కృషి చేశారని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆర్‌సీహెచ్ వెంకట్రావు అన్నారు. గురువారం ఇక్కడి శాఖా గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సరోజిని నాయుడు జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న పోటీ పరీక్షలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను నిరుద్యోగులు ఉపయోగించుకుని మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. గ్రంథాలయ అధికారిణి దమ యంతి, ఉపాధ్యాయుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

వైసీపీ మాకవరపాలెం

మండల అధ్యక్షుడిగా 'చిటికల'

మాకవరపాలెం, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ మండల అధ్యక్షుడిగా చిటికల వెంకటరమణ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్టు పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రుత్తల వాసు తెలిపారు. గురువారం మాకవరపాలెంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. 40మందితో పూర్తిస్థాయిలో కమిటీ నియమిస్తూ కార్యాలయం ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, పెట్ల భద్రాచలం, పాశపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెరకు రైతులకు కటింగ్ ఆర్డర్ల జారీకి చర్యలు

చోడవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఫ్యాక్టరీలో వరుసగా క్రషింగ్ అంతరాయంతో గంటల తరబడి చెరకు బళ్లు యార్డులో నిలిచిపోతుడడంతో జనసేన నాయకులు పీవీఎస్ ఎన్ రాజు, ఇతర నేతలు గోవాడ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 16నుంచి దీక్షలకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించారు. ఈ స్థితిలో ఫ్యాక్టరీలో చెరకు రైతులకు కటింగ్ పర్మిట్ల జారీని అధికారులు బుధవారం నుంచి ప్రారంభించారు. రెండవ బాయిలర్‌ను సైతం రన్నింగ్‌లో పెట్టిన అధికారులు, రోజువారీ క్రషింగ్ 3వేల టన్నులకు పెంచేదిశగా ఏర్పాట్లు చేశారు. రానున్న రోజుల్లో ఎలాంటి అవాంతరాలు లేకుంటే క్రషింగ్ సాగడంతో పాటు, సకాలంలో చెరకు క్రషింగ్ ఆడేందుకు అవకాశం ఉంటుందని కార్మికులు అంటున్నారు.

హోరాహోరీగా గుర్రాల పరుగు పోటీలు



:అర్జునగిరి గ్రామంలో పరుగులు తీయిస్తున్న రౌతు

చీడికాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో అర్జునగిరి గ్రామంలో గురవారం జిల్లా స్థాయి గుర్రాల పరుగు పోటీలు ఘనంగా జరిగాయి. గ్రామంలో వరహాలక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం ముగింపు సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్ర గుర్రం పరుగుపందాలు నిర్వహించారు. పది గుర్రాలు పాల్గొన్నాయి. వీటిలో విజేతలకు బహుమతులు అం దించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెంటకోట అమ్మ తల్లినాయుడు, ఉత్సవ కమిటీ పెద్దలు జె.ప్రసాద్, గూడెపు కామరాజు, జె.వెంకటరమణ, సర్పంచ్ బి.రమాదేవి, ఉపసర్పంచ్ గొర్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దిబ్బపాలెంలో మరిడిమాంబ తీర్థం

మండలంలోదిబ్బపాలెంలో మరిడిమాంబ తీర్థమహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తదితర టీడీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం జిల్లాస్థాయి ఎడ్లపరుగుపోటీలు జరిగాయి. 12 జతలు పాల్గొన్నాయి. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దారపు పెద్దినాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కోడి పందేలుపై దాడి



పందేంరాయుళ్లు, కోడి పుంజులతో పోలీసులు

రావికమతం, ఫిబ్రవరి 13, (ఆంధ్రజ్యోతి): మండలంలో చిలకవానిపాలెంలో కోడి పందేలు ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్టు కొత్తకోట ఎస్‌ఐ. ఎం. శ్రీనివాస్ తెలిపారు. టి.అర్జాపురం శివారు చిలక వానిపాలెం అమ్మవారి పండగ సందర్భంగా శివారులో గుట్టుగా పందేలు నిర్వహిస్తుండగా ఎస్‌బీ పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు చెప్పారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారినుంచి రెండు పందేం కోడి పుంజులు, రూ.900 స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

అలరించిన భజన బృందాల గీతాలపనలు

రావికమతం, ఫిబ్రవరి 13, (ఆంధ్రజ్యోతి):మండలంలో మర్రివలసలో గురువారం నిర్వహించిన భజన బృందాల గీతాలపన పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి వార్షిక మహోత్సవాన్ని గత బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. స్వామి వారికి ప్రత్యేక పూజలతో పలు గ్రామాలకు చెందిన భజన బృందాలకు పోటీలు నిర్వహించారు. గురువారం అనకాపల్లికి చెందిన బసవ తారక రామ భజన బృందం ఆలపించిన భక్తి గీతాలాపనలు గ్రామస్థులను ఆకట్టుకుంది. భజన బృందాలకు ఉత్సవం ముగింపు రోజున నగదు బహుమతులు ఉత్సవ కమిటీ అందించనుంది.

బర్డ్ ఫ్లూపై అప్రమత్తం

▸ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చిట్టినాయుడు

మాడుగుల రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ వైరస్‌పై ప్రజలను అప్రమత్తం చేయడానికి మండలానికి మూడు ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాల చొప్పున ఏర్పాటు చేసినట్టు మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు చిట్టినాయుడు తెలిపారు. మాడుగుల, చీడికాడ మండలాల్లో ఒక పశు వైద్యాధికారి, పశు సంవర్ధక సహాయకుడితో ర్యాపిడ్ రెస్పాన్స్ ఆరు బృందాలను ఏర్పాటు చేసి కోళ్లఫారాలను తనిఖీ చేస్తున్నట్టు వివరించారు. కోళ్లఫారం నిర్వాహకులకు బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాప్తించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తున్నామన్నారు. ఈ వారం రోజులుగా ఈ మేరకు బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. ఎక్కడా బర్డ్‌ఫ్లూ కేసులు నమోదు కాలేదని చెప్పారు. పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ చర్యలు పాటించాలని సూచించారు. కోళ్ల షెడ్ల ప్రవేశమార్గంలో ఫుట్‌పాత్‌లు 0.01శాతం పొటాషియం పర్మాంగనేట్ ద్రావణం, షెడ్‌ల పరిసరాల్లో 2శాతం సోడియం హైపోక్లోరైట్ లేదా బ్లీచింగ్ పౌడర్ లేదా సున్నం చల్లాలని కోరారు. పౌల్ట్రీల్లో పనిచేసే సిబ్బంది వ్యక్తిగత శుభ్రత పాటించాలని, కోళ్లు చనిపోతే సంబంధిత పశు వైద్యాధికారులకు తెలియజేసి పూడ్చిపెట్టాలని సూచించామన్నారు. బర్డ్‌ఫ్లూ వైరస్‌పై ఆందోళన చెందవద్దని, బాగా ఉడికించిన చికెన్, గుడ్లు తినవచ్చునని ప్రజలకు ఆయన సూచించారు.



కేజేపురంలో కోళ్లఫారం యజమానితో మాట్లాడుతున్న వైద్యాధికారి మణిలక్ష్మణ్

ఘనంగా దుర్గమ్మ మహోత్సవం



చిలక వానిపాలెంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రావికమతం, ఫిబ్రవరి 13, (ఆంధ్రజ్యోతి): మండలంలో టి. అర్జాపురం పంచాయతీ శివారు చిలకవానిపాలెంలో దుర్గమ్మ వార్షిక మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు గంటూరు లక్ష్మణరావు అమ్మవారికి విశేష కుంకుమ అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని గ్రామ సర్పంచ్ మడగల ఫాల్గుణ భవానీ దంపతులు. వైస్ ఎంపీపీ మత్సా భవానీ ప్రసాద్, రేవతి దంపతులు, ఉప సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు సీతిన రాము,కుమారి, మత్సా అర్జున వెంకటలక్ష్మి దంపతులు, భక్తులు దర్శించుకున్నారు. అనంతరం ఘటాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నేల వేషాలు ఆకట్టుకున్నాయి.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కె.కోటపాడు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కె. కోటపాడు ఫీడర్లో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం పది గం టల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ ఉండదని అసిస్టెంట్ ఇంజినీర్ ఎం. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోలుగుంటలో..

రోలుగుంట: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల చేపడుతున్నందున ఈనెల 14, 15 తేదీల్లో వ్యవసాయదారులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఆపరేషన్స్ వీడీవీ రామకృష్ణారావు తెలిపారు. ఈ రెండు రోజులు రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 7 వరకు, మళ్లీ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

సమయపాలన పాటించాలి

చీడికాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీవో హేమసుందరరావు ఆదేశించారు. కోనాం సచివాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రతీ గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ అన్ని శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శులు ఎస్.సింహాచలంనాయుడు, ఎం.వనిత, ఇతర సి బ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల దుష్ప్రభావంపై అవగాహన



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చోడవరం, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురువారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ఎస్ పీవోల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాల ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ.వీ.వీ. సత్యవతి, ఎస్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, బి. పిచ్చమ్మ, రత్నభారతి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా చింతపండు విక్రయాలు



కోనాం సంతలో చింతపండును విక్రయిస్తున్న గిరిజనులు

చీడికాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోనాంలో జరిగే వారపు సంతకు ఈ సీజన్‌లో తొలిసారిగా ఏజెన్సీ గ్రామాల నుంచి కొత్త చింతపండు వచ్చింది. చింతపండు నాణ్యతగా ఉం డటంతో కొనుగోలుకు వ్యాపారులు పోటీపడ్డారు. కిలో రూ.55నుంచి రూ.60లు వరకూ ధర పలికింది. గంట వ్యవధి లోనే విక్రయం పూర్తయింది. చింతపండు అమ్ముడుపోవడంతో గిరిజనులు ఆనందం వ్యక్తంచేశారు. వారానికి సరిపడా నిత్యావసరాలు కొనుగోలు చేసి స్వగ్రామాలకు వెళ్లిపోయారు.

సమష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

రావికమతం, ఫిబ్రవరి 13, (ఆంధ్రజ్యోతి): పార్టీలకతీతంగా సమష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు అన్నారు. మండలంలోని మట్టవానిపాలెంలో నిర్మించిన రామాలయంలో ఎమ్మెల్యే రాజు పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మైచర్ల నాయుడు, సర్పంచ్ లక్ష్మీ శంకర్, టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రాపర్తి అప్పలనర్సమ్మ, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఈ రామాలయ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రాజుకు ఆలయ ప్రధాన అర్చకులు వాణి శర్మ, గ్రామస్థులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. సీతారామ లక్ష్మణ సమేత అంజనేయ స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఆలయం అభివృద్ధికి కృషిచేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ బంటు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజును సత్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

23న పోతురాజుబాబు జాతర

రోలుగుంట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శరభవరంలో ఈ నెల 23న పోతురాజుబాబు జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాడ చంద్ర తెలిపారు. ఈ జాతర సందర్భంగా ఆ రోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

ప్రేమగా... సాగిపో!



రెండు స్వచ్ఛమైన మనసుల కలయిక

» జీవితంలో అదో మధుర భావన

» నిలువనీయదు.. నిద్దుర రానీయదు..

నేడు ప్రేమికుల దినోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రేమ.. రెండక్షరాలు కాదు...రెండు స్వచ్ఛమైన మనుసులు. ఆ మధురానుభూతిని పరస్పరం పంచుకునే ఇద్దరు మనుషులు. పగలే వెన్నెల కురిసినట్టు, ప్రపంచమంతా పూలు పరిచినట్టు తియ్యని భావన. మెలకువలో స్వప్నం.. నిద్దురలో కలవరం. మదిలో పదిలంగా దాచుకున్న మాటను అవ్యక్తమైన భాషతో వ్యక్తీకరించే సమయమే ప్రేమికుల దినోత్సవం.

ఒకప్పుడు ఇతర దేశాల్లో.. ఆ తరువాత దేశంలోని పట్టణాలు, నగరాలకే పరిమితమైన 'వాలెంటైన్స్ డే' ఇప్పుడు పల్లెలకు విస్తరించింది. కానుకలతో మదిలో మాటలనూ...గ్రీటింగ్‌కార్డుల ద్వారా... తమలోని దాచుకున్న ఊసులను ఒకరితో ఒకరు పంచుకుంటూ మనసులు ఒక్కటవడమే ప్రేమ. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రేమను గెలిపించుకుని కలిసి జీవించాలనే తాపత్రయం ప్రేమికుల్లో జలపాతంలా ప్రవహిస్తూనే ఉంటుంది. తరాలు, స్వరాలు మారినా అమృతంలా గోచరిస్తుంది. నేడు ప్రేమికుల దినోత్సవం.



ఆకర్షణ ప్రేమ కాదు

ప్రేమలో ఆకర్షణ ఉంటుంది. కానీ ఆకర్షణే ప్రేమ కాదు. జీవితానికి సరిపడా సమగ్ర అవగాహనతో ప్రేమికులు నిర్ణయం తీసుకోవాలి. ఇరు కుటుంబాల్లోని పెద్దలను ఒప్పించి, కలిసి జీవించేందుకు సిద్ధపడాలి. అలాకాకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే వివాహానంతరం అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉంటుంది. ప్రేమలో క్షణికావేశం కూడదు. చదువులోను, చేస్తున్న వృత్తిలోనూ రాణించి, జీవితంలో స్థిరపడే స్థాయికి వచ్చి, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ.. పరిణితి చెందిన వయసులోనే నిజమైన ప్రేమను స్వీకరించాలి. దానిని వివాహ బంధంగా మలచుకోవాలి.

హత్యలు, ఆత్మహత్యలు వద్దు

ప్రేమించడం తప్పుడు కాదు. ప్రేమించిన వారిని బాధపెట్టడం మోసంతో సమానం. ప్రస్తుతం ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లో క్షణ కాలంలో ప్రేమ చిగురిస్తోంది. దాని పేరిట ఎన్నెన్నో మోసాలు జరుగుతున్నాయి. ప్రేమను దక్కించుకునే క్రమంలో తమ జీవిత లక్ష్యాలను దూరం చేసుకుని, ఉత్తమ ఆశయాలకు గండిపడేలా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ప్రేమ పిచ్చోళ్లు అయిపోతున్నారు. ప్రేమ ప్రాణం పోయాలే కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణం తీయకూడదు... తీసుకోకూడదు. మదిలో అలాంటి ఊహలు వస్తే అది నిజమైన ప్రేమ కానేకాదు.

వివాహమే అంతిమ లక్ష్యం

నిజమైన ప్రేమ లక్ష్యం వివాహం. ప్రేయసీ ప్రియులు నిండు నూరేళ్లు కలిసి ఉండాలని ఉవ్విళ్లూరాలి. ప్రతిరోజూ ప్రేమను పంచుకుంటూనే జీవిత మాధుర్యాన్ని గ్రోలాలి. అలాంటి ప్రేమ సామాజికంగా ఆమోదయోగ్యం. లేదంటే అతి ప్రేమ కానేరదు. మాయని మచ్చగా మారి జీవితాలను చిదిమేస్తుంది. సమాజానికి చెడు చేస్తుంది. రెండుహృదయాల కలయికే ప్రేమని గుర్తించగలిగితే ప్రేమికుల జీవితాలు సాఫీగా సాగిపోతాయి. అలాంటి దంపతులు బావి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తారు.

వాలంటైన్ ప్రేమ కథ

రోమన్ సామ్రాజ్యంలో వాలంటైన్ అనే వ్యక్తిని జైల్లో నిర్బంధించారు. జైలు ఆవరణలో తిరుగుతున్న జైలర్ కుమార్తెను చూసి అతడు మనసు పారేసుకుంటాడు. తనకు ఉరి శిక్ష అమలు చేసేముందు ఆమెకు లేఖరాసి చివర్లో ... నీ వాలం టైన్... అని ముగిస్తాడు. అమర ప్రేమికుడు వాలంటైన్ మరణానికి గుర్తుగా వాలంటైన్స్ డే జరుపుకుంటున్నారనేది ఓ కథనం.

మధుర జ్ఞాపకం



» చాక్లెట్లు, కానుకలతో ప్రేమికులు రెడీ

» ప్రేమను తెలిపే కార్డులూ సిద్ధం

» మార్కెట్లో రూ.99 నుంచి రూ.1,100 మధ్య ధరలు

ప్రేమికుల దినోత్సవం సందర్భంగా తమలో గుండెల నిండా నింపుకున్న ప్రేమకు కానుకలను జోడించి అందించడం ఆనవాయితీ. హృదయానికి దగ్గర ఉండే వాటితో పాటు, ఎదుటి వారి అభీష్టానికి తగ్గట్టుగా కానుకలను ఎంచుకుని మరీ అందించడం ప్రేమికుల జీవితంలో మధుర జ్ఞాపకం. అందుకోసం ఒక్కోసారి రోజుల తరబడి అన్వేషించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల వస్తువులు అందుబాటులోకి వచ్చాయి. అవ్యక్తమైన అనుభూతిని ప్రేమగా అందించేలా అద్భుత అవకాశాన్ని అందిస్తున్నాయి.

ఎన్నెన్నో రకాలు

ప్రేమికులు ఒకరికి ఒకరు ఇచ్చి పుచ్చుకునేందుకు వీలుగా మార్కెట్‌లో అనేక రకాల వస్తువులు విరివిగా లభిస్తున్నాయి. అందులో హార్ట్ సింబల్స్‌తో కూడిన వస్తువులకు మంచి డిమాండ్ ఉంది. రెడ్ కలర్‌తో కూడిన స్టిక్, లవ్‌సింబల్స్, ఎన్నెన్నో రకాల చాక్లెట్లు, లైటింగ్.. అండ్..కపుల్స్ చాక్లెట్స్, సింగిల్ పవర్స్. కీచెయిన్స్, ఫుల్ బోర్డు, విత్ లవ్ గిఫ్ట్ పెద్ద పరిమాణంలోని లవ్ సింబల్, ఐ లవ్‌ యూ బాక్సు రౌండ్ టూ కపుల్స్ లైటింగ్ వంటి వాటికి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. ఇలాంటి వాటిని కొనుగోలు చేసి ప్రేమగా అందించేందుకు ప్రేమికులు అమిత ఆసక్తిని కనబరుస్తున్నారు.

పింగాణీ వస్తువులు అదుర్స్..

ప్రేమికులు కానుకలు ఇచ్చుకునేందుకు తాజాగా ప్రత్యేక డిజైనింగ్ కార్డులు, గిఫ్టులు, గాజు, పింగాణీలతో తయారు చేసిన వస్తువులు ఆకట్టుకుంటున్నాయి. నగరంలో గత 15 రోజులుగా చేతితో రూపొందించిన ఇలాంటి వస్తువులను వ్యాపారులు విక్రయిస్తున్నారు. మనసుకు హత్తుకునే కానుకలను ఆకట్టుకునేలా రూపొందించి, విక్రయాలకు సిద్ధం చేశారు.

వన్నె తగ్గని ప్రేమ కార్డులు



ప్రేమను వ్యక్త పరిచేందుకు, మదిలోని భావాలను అక్షరాలుగా ఏర్చి కూర్చి చేతితో అందమైన కాగితంపై రాసిచ్చే రోజులు దాదాపుగా అంతరించిపోయాయి. అయితే తమలోని భావనకు దగ్గరగా ఉండే వివిధ రకాల ప్రేమ కార్డులు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. ఇలాంటి కార్డులను ఎంపికచేసుకుని, వాటికి మధురమైన చాక్లెట్లను జోడించి.. ప్రేమికుల దినోత్సవానికి స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు.

విక్రయాలు సాధారణం

ఈ ఏడాది ప్రేమికుల దినోత్సవం సందర్భంగా కార్డులు, ఇతర సామగ్రి విక్రయాలు సాధారణంగా జరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వస్తువును బట్టి వాటి ధరలు రూ.99 నుంచి రూ.1,100 మధ్య ఉన్నాయని తెలిపారు. ప్రేమికులను ఆకట్టుకునేలా వివిధ డిజైన్లలో రూపొందించి విక్రయానికి సిద్ధం చేశామని వివరించారు.





శాస్త్రీయ భావనా ఉంది

మనలో ప్రేమ భావన కలగడానికి రసాయన శాస్త్రాన్ని అనుసరించి శాస్త్రీయ భావన ఉంది. హృదయం, మెదడు సంయుక్తంగా పనిచేయడంతో మెదడులో ఉత్పన్నమయ్యే డోపామైన్ అనే హార్మోన్ మనిషిలో శృంగార తలంపులకు బాధ్యత తీసుకుంటుందని అమెరికాకు చెందిన మానసిక శాస్త్రవేత్త హెలెన్ ఫిషర్ అన్నారు. డోపోమైన్‌కు తీవ్రమైన ఉత్తేజాన్ని కలిగించే శక్తి కూడా ఉందని తేల్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం 9-19 ఏళ్ల మధ్య యువతలోనే ఈ హార్మోన్‌ల ప్రభావం ఎక్కువ. ఈ వయసులో వారిలో కలిగే భావనలు, కోరికలు ఎదుటివారిపై తెలియని ఇష్టాన్ని, ప్రేమను కలిగిస్తుంటాయి. బాహ్య సౌందర్య ఆకర్షణలోపడి వారు క్షణం కనబడకపోయినా ఆందోళనకు గురవుతుంటారు. దానినే ప్రేమగా భావిస్తారని నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో ప్రేమకు ఆకర్షణే కారణం. ఇంట్లో పరిస్థితులు ఇందుకు దోహదపడతాయి. ప్రేమించడానికి నిర్ణీత వయసంటూ లేకున్నా 23 ఏళ్ల తరువాత ప్రేమలో పడితే దానిని నిజమైన ప్రేమగా చెప్పవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఈ వయసులో ఉన్న వారికి జీవితంపై అవగాహన, కుటుంబ పరిస్థితులపై పరిణతి ఉంటుందని చెబుతున్నారు. ఎదుటి వారిని అర్థం చేసుకునే శక్తి ఉంటుంది కాబట్టి తప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం తక్కువగా ఉంటుందంటారు.

క్రీడాకారులకు శాప్ చైర్మన్ సత్కారం



క్రీడాకారులను సత్కరించిన శాప్ చైర్మన్ రవినాయుడు

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన ఐదవ అంతర్జాతీయ టెన్నికాయిట్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు గురువారం సత్కరించారు. అసోసియేషన్ ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా శాప్ చైర్మన్‌ను కలవగా అంతర్జాతీయస్థాయి బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఆర్.మౌనిక, పి.జె.ఎం.డి.రామారావు, వి. వినయ్‌కుమార్‌లను చైర్మన్ రవినాయుడు సత్కరించి అభినందించారు. జాతీయ టెన్నికాయిట్ సమాఖ్య టెక్నికల్ కమిటీ చైర్మన్ కేఎన్‌వీ సత్యనారాయణ ఈ సందర్భంగా రవినాయుడును సత్కరించి నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.



కోనాంలో జాతీయ ఆరోగ్య మిషన్ బృందం

» వైద్య సేవలు, మందుల పంపిణీపై ఆరా

చీడికాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలని, రోగులు ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి రాకూడదని జాతీయ ఆరోగ్య మిషన్ సభ్యులు డాక్టర్ కణ్ణన్, డాక్టర్ శృతి, డాక్టర్ దీపిక అన్నారు. వీరు మంగళవారం కోనాం గిరిజన గ్రామాన్ని సందర్శించారు. చీడికాడ వైద్యులు, సిబ్బందితో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద సమావేశం నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు, పురుషులను ఉప కేంద్రం వద్దకు రప్పించి ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలు, మందుల పంపిణీ గురించి ఆరా తీశారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షించారు. పీవీటీజీలకు సంచార వాహనం ద్వారా ఎన్ని రకాల మందులు అందజేస్తున్నారు? వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి? అని వైద్యాధికారులు సునీల్‌కుమార్, శ్రీనివాసరావులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, బాలింతలకు అందుతున్న ఆరోగ్య సేవలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి అందిస్తున్న



గిరిజన ప్రజలతో మాట్లాడుతున్న జాతీయ ఆరోగ్య మిషన్ సభ్యులు

మందుల గురించి అడిగారు. గత ఆరు నెలల్లో గ్రామంలో మలేరియా, డెంగ్యూ, క్షయ, కుష్ఠువ్యాధి బారిన పడినట్టు గుర్తించారా అని ప్రశ్నించారు. అధిక రక్తపోటు, మధుమేహం రోగులకు అందుతున్న సేవలపై ఆరాతీసి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలుగు ఈశ్వరమ్మ, ఏపీ గిరిజన సంక్షేమ శాఖ ప్రోగ్రాం అధికారి ఎం.రమేశ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, 104 జిల్లా అధికారి కె.అచ్యుతరావు, డివిజనల్ సూపర్‌వైజర్ వి.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ ద్వారా సింహాచలం దేవస్థానం సేవలు

సింహాచలం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో అధికారులు వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టారు. భక్తులు ఆర్జిత సేవల టికెట్ల కొనుగోలు, విరాళాల సమర్పణ వంటివి వాట్సాప్ (9552300009) ద్వారా చేసుకోవచ్చునని కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావు తెలిపారు. పైన పేర్కొన్న నంబర్‌కు అంగ్లంలో హాయ్ అని పంపితే పలు సేవలు అందుబాటులోకి వస్తాయి. అందులో సింహాచలం దేవస్థానాన్ని ఎంపిక చేసుకుని దర్శనం, సేవలు, డొనేషన్లు..ఆప్షన్లు కనిపిస్తాయి. అందులో మనకు కావలసిన దానిని ఎంపిక చేసుకోవచ్చు. నిర్దేశించిన రుసుమును చెల్లించి తగు డిజిటల్ రశీదును పొందాలి.

వందేభారత్‌కు ఏలూరులో హాల్ట్ కొనసాగింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఏలూరు స్టేషన్‌లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన హాల్ట్‌ను మరో ఆరు నెలలపాటు కొనసాగించనున్నామని వాల్తేరు డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. సికింద్రాబాద్ నుంచి విశాఖ వచ్చే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20707) ఉదయం 9.49 గంటలకు ఏలూరు స్టేషన్‌కు చేరి..తిరిగి 9.50 గంటలకు బయలుదేరుతుంది. ఇక విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20708) సాయంత్రం 5.44 గంటలకు ఏలూరు స్టేషన్‌కు చేరి, తిరిగి 5.45 గంటలకు బయలుదేరుతుంది. ఇరువైపులా కేవలం ఒక నిమిషం మాత్రమే హాల్ట్ కల్పించారు.

అనారోగ్య సమస్యలతో వృద్ధురాలి ఆత్మహత్య



శౌంఠ్యాన నాగరాజు (ఫైల్ ఫొటో)

నర్సీపట్నం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాతవరం మండలం డి.యర్రవరం గ్రామానికి చెందిన శౌంఠ్యాన నాగరాజు(97) కొంతకాలం నుంచి మూత్ర పిండాలు, గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నది. కుటుంబ సభ్యులు నర్సీపట్నంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించారు. ఈ నెల పదో తేదీ మధ్యాహ్నం ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. బంధువుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక పెద్ద చెరువులో ఒక వృద్ధురాలి మృతదేహం తేలిందని సమాచారం రావడంతో పెద్దకుమారుడు చిట్టిబాబు, బంధువులు వచ్చి పరిశీలించారు. మృతదేహం తన తల్లిదేనని నిర్ధారించుకున్న చిట్టిబాబు.. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన తల్లికి అనారోగ్య సమస్యలు ఉన్నాయని, కొంతకాలం నుంచి మతిస్థిమితం లేదని ఆయన తెలిపారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	96.00
లైవ్ ధర	116.00
విత్ స్కిన్	202.00
స్కిన్ లెస్	212.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	465
విజయనగరం	469
శ్రీకాకుళం	469

24 గంటల్లో నిందితుడి అరెస్టు

» చోరీ సొత్తు స్వాధీనం

మునగపాక, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇరవై నాలుగు గంటలోనే చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ వెల్లడించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ సాయంత్రం గణపర్తి గ్రామంలో పొలం పని చేస్తుండగా మహిళా రైతు మెడలో పుస్తెలు తాడు, నల్లపూసలు బంగారం ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తి బలవంతంగా లాక్కెళ్లినట్టు అదే గ్రామానికి చెందిన కాండ్రేగుల సన్యాసమ్మ ఫిర్యాదు చేశారని చెప్పారు. స్థానిక ఎస్‌ఐ పి.ప్రసాదరావు అతని సిబ్బంది చోరీ ప్రాంతానికి వెళ్లి బాధితురాలు చెప్పిన వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగించారన్నారు. దర్యాప్తులో కశింకోట మండలం నర్సింబిల్లికి చెందిన మజ్జి శ్రీధర్ చోరీకి పాల్పడినట్టు గుర్తించామన్నారు. అతని నుంచి చోరీ సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకున్నామని, నిందితుడు శ్రీధర్‌ను గురువారం రిమాండ్‌కు తరలించామన్నారు. కేసును ఛేదించిన ఎస్‌ఐ పి.ప్రసాదరావును ఆయన అభినందించారు. ఈ కేసులో శ్రమించిన పోలీసులు కాకి రమణ, లీలా కృష్ణలకు ప్రోత్సాహక నగదు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూదం, అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రేషన్ బియ్యంలో రాళ్లు, ఎలుకల వ్యర్థాలు

... 5వ పేజీ తరువాయి

ఇస్తున్నారని అంటున్నారు. కాగా రేషన్ బియ్యంలో రాళ్లు, ఎలుకల పెంటికలు వస్తున్న విషయం తెలుసుకున్న ఎలమంచిలి పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దారు కె.నూకరాజు, ఆర్‌ఐ విష్ణు జంపపాలెం గ్రామంలో పర్యటించి వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని నూకరాజు చెప్పారు.

టమాటా కిలో రూ.2

... 5వ పేజీ తరువాయి

నెల రోజుల క్రితం 30 కిలోల క్రేట్ టమాటాలు రూ.300-350 ధర పలికాయి. ఆ తరువాత నుంచి మార్కెట్‌కు టమాటాల రాక పెరగడంతో ధర తగ్గిపోతున్నది. గత వారం క్రేట్ టమాటాలు రూ.150 పలకగా, ఈ వారం రేటు మరింత తగ్గిపోయింది. క్రేట్ టమాటాల ధర రూ.50-60కి తగ్గిపోయింది. వివిధ గ్రామాల నుంచి రెండు వందలకుపైగా క్రేట్లలో టమాటాలు తీసుకు రాగా, వీటిలో సగం మాత్రమే అమ్ముడుపోయాయి. మధ్యాహ్నం 12 గంటల వరకు వేచి చూసినా కొనేవారు లేకపోవడంతో రైతులు నిరాశతో టమాటాలను ఇళ్లకు తీసుకెళ్లిపోయారు. ఊరగాయ పచ్చళ్లు తయారు చేసుకుని వాటిని అమ్ముకుంటామని చెబుతున్నారు. కొంతమంది రైతులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రిటైల్‌గా టమాటాలు అమ్ముకుంటున్నారు.

ఈ రోడ్డుకు మోక్షం లేదా?

... 5వ పేజీ తరువాయి

అంగీకరించారు. గత ఏడాది డిసెంబరు 3వ తేదీన అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేశారు. ఈ ఏడాది డిసెంబరు చివరినాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. శృంగవరం నుంచి గన్నవరంమెట్ట వరకు రహదారిని అభివృద్ధి చేయడంతోపాటు 10 కల్వర్టులు, వెర్రిగెడ్డపై రెండుచోట్ల వంతెనలు నిర్మిస్తారు. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగి 70 రోజులు అవుతున్నప్పటికీ పనులు మొదలు కాకపోవడంపై ఆర్‌అండ్‌బీ జేఈ నారాయణరెడ్డిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. టెండర్ అగ్రిమెంటు ఎప్పుడో పూర్తయ్యిందని, కాంట్రాక్టర్ వెంటనే పనులు మొదలు పెట్టేలా చర్యలు చేపడతామని చెప్పారు.

క్రైం... crime news

ఒకరి ఆత్మహత్య

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇంటి దస్తావేజులు ఇవ్వమని అప్పు ఇచ్చిన వ్యక్తి ఒత్తిడి చేయడంతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించి ఆయన వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక లోకావారివీధికి చెందిన దొమ్మేటి వెంకట సత్యనారాయణ(52), బొగ్గారపు వీధిలోని శ్రీధరాల పైడిశెట్టి నుంచి రూ.8 లక్షలు అప్పు తీసుకున్నాడు. తన ఇంటిని తనఖా పెట్టి అప్పు తీసుకుంటున్నట్టు పురోణి రాశాడు. అయితే ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లు పైడిశెట్టికి ఇవ్వలేదు. దీనిపై ఇరువర్గాలు కోర్టుకు వెళ్లారు. ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లు కోర్టులో సమర్పించాలని పైడిశెట్టికి సూచించడంతో ఆ డాక్యుమెంట్ల కోసం సత్యనారాయణను పైడిశెట్టి అడుగుతుండేవాడు. దీంతో ఒత్తిడి భరించలేక 11వ తేదీ రాత్రి సత్యనారాయణ బొగ్గారపు వీధిలోని పైడిశెట్టి ఇంటి ఎదుట గడ్డి నివారణ మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు ఎన్టీఆర్ వైద్యాలయంలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందినట్టు సత్యనారాయణ భార్య విజయలక్ష్మి గురువారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి



అప్పికొండ కిరణ్ (ఫైల్ ఫొటో)

కె.కోటపాడు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక డం పింగ్ యార్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. చోడవరం మండలం గవరవరం గ్రామానికి చెందిన అప్పికొండ కిరణ్ (21) విశాఖలోని షిప్‌యార్డులో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం గవరవరంలో గ్రామదేవత పండుగ వుండడంతో స్నేహితుడితో కలిసి మోటారు సైకిల్‌పై విశాఖ నుంచి సొంతూరుకు బయలేరాడు. సాయంత్రం నాలుగున్నర గంటల సయమంలో కె.కోటపాడు డంపింగ్ యార్డు వద్ద మలుపు తిరుగుతుంటూ బైక్ అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ క్రమంలో కిరణ్ డివైడర్‌కు బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతిచెందాడు. బైక్ వెనుక కూర్చున్న ఇతని స్నేహితుడికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం గురించి తెలుసుకుని తల్లిదండ్రులు ఇక్కడకు చేరుకుని కుమారుడి మృతదేహాన్ని చూసి భోరున విలపించారు. కిరణ్ తండ్రి బాబురావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

బంగారమ్మపాలెంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బంగారమ్మపాలెం సముద్రతీరంలో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు ఎస్‌ఐ విభీషణరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన అందించిన వివరాలిలా ఉన్నాయి. ఇక్కడి సముద్ర ఒడ్డుకు గుర్తు తెలియని సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు గల ఓ వ్యక్తి మృతదేహం కొట్టుకు వచ్చింది. శరీరం మొత్తం పాలిపోయి ఉండడంతో మృతిచెందిన వ్యక్తి ఎవరనేది గుర్తు పట్టలేకపోయారు. శరీరంపై గ్రీన్ కలర్ టీషర్టు మాత్రమే ఉందని, దీని ఆధారంగా మృతిచెందిన వ్యక్తి ఎవరనేది తెలిస్తే 9440796107, 9440904208 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

రాంబిల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం చేసిన కేసులో అప్పారాయుడుపాలేనికి చెందిన సేనాపతి నాగేంద్ర (20)ను గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని రాంబిల్లి సీఐ నర్సింగరావు తెలిపారు. బాలిక తల్లిదండ్రులు ఈ నెల 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్డరోడ్డు సమీపంలో హైవేపై బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడిన మహిళ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కాకినాడ స్వామినగర్‌లో నివాసముంటున్న పచ్చికూర గణేశ్ ఈ నెల 9న భార్య దేవి(32), మూడేళ్ల కుమార్తెతో కలిసి బైక్‌పై స్వగ్రామమైన బుచ్చెయ్యపేట మండలం చిన్నమదీనా వచ్చాడు. బుధవారం తిరిగి కాకినాడ వెళుతుండగా ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి దాటిన వెంటనే అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న వ్యాన్ ఢీకొంది. దీంతో ముగ్గురూ రోడ్డుపై పడిపోవడంతో దేవి తలకు తీవ్ర గాయాలయ్యాయి. దేవిని నక్కపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేశారు. అదే రోజు అర్ధరాత్రి ఆమె తలకు సర్జరీ చేశారు. అయినా పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం మృతి చెందింది. భర్త గణేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.